RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 327 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 23 ఫిబ్రవరి 2025 | వెల : 4/-

### ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా

## ఆర్బీబీ మాజీ గవర్నర్

- ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెకట్రరీ2గా నియమించడానికి క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర
- తాతా ఉత్తర్వులు ప్రకారం ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ శక్తికాంత్ దాస్ ఈ పదవిలో కొనసాగనున్నారు
- భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత్ దాస్..



## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి

- 3 మీటర్ల మేర పడిపోయిన టన్నెల్ పైకప్పు
- తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు కార్మికులు.. 8 మంది గల్లంతు
- రక్షించిన తోటి కార్మికులు .. హుటాహుటిన జెన్‌కో హాస్పిటల్‌కు తరలింపు



## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

- దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది
- రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది..
- ఆ మేరకు భద్రత పెరగాలి
- దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది
- ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు
- ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో - మిగతా3లో



## ఆ విషయంలో మాతో ఆటలొద్దు

- కేంద్రానికి కమల్‌హాసన్ వార్నింగ్
- 'తమిళులకు భాష చాలా ముఖ్యమైనది
- మాతో ఈ విషయంలో ఆలలొద్దు
- భాష కోసం ప్రాణాలు కూడా వదిలేశాం
- మా పిల్లలకు కూడా ఏ భాష కావాలో తెలుసు.

### సీఎం రేవంత్ సవాల్‌ను

# స్వీకరిస్తున్నా

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తాం

ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు

చర్చకు రమ్మనడం హాస్యాస్పదం

దేనికి చర్చకు రావాలో సీఎం రేవంత్ స్పష్టం చేయాలని: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నిజామాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తామని.. సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హామీలు అమలుకు ప్రణాళిక, కార్యాచరణ ప్రకటిస్తే చర్చకు సిద్ధమన్నారు. ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు. చర్చకు రమ్మనడం హాస్యాస్పదం. దేనికి చర్చకు రావాలో సీఎం రేవంత్ స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలి. బీజేపీని ఆదరించాలి. బీఆర్ఎస్ పాలనలో శాసన మండలి ప్రాధాన్యత తగ్గింది. ఎన్నికల్లో పసుపు బోర్డు ప్రభావం ఉంటుంది. కులగణనకు - మిగతా3లో

## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధం

ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం

25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం

ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ



# బీసీలపై పెద్ద కుట్ర

- బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ ఫైర్
- "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి
- ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్
- "రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి
- ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు
- బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం
- బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు.
- రాహుల్ గాంధీ ఆశయం మేరకే...!
- బీసీ కులగణనపై రేవంత్ రెడ్డి
- కులగణన చారిత్రాత్మకమైన నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- కులగణన విషయంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వెల్లడి



హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ బీసీ నేతలదేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన బీసీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి.. ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్ విసిరారు. "రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు. బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం. బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి కొస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశాం" అని రేవంత్ చెప్పారు. "కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారు. - మిగతా3లో



## 3 రాష్ట్రల్లో మోదీ పర్యటన

- మధ్యప్రదేశ్ బీహార్ అసోం రాష్ట్రాల్లో 23 నుంచి 25 వరకూ ఆయన పర్యటన
- మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌ను మోదీ శంకుస్థాపన
- 23వ తేదీన ఆయన మధ్యప్రదేశ్ ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు.
- ప్రధాని 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు గౌహతి చేరుకుంటారు



### రేవంత్ రెడ్డి దివాళాకోరు..

## అబద్దాల రాయుడు

- మోడీ తలకిందులుగా తపస్సు చేసినా, రాహుల్ గాంధీ వంద జోడో యాత్రలు చేసినా కేసీఆర్ లెక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేరు.
- తెలంగాణ దివాళా తీసిందని రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్దాలే
- గత 15 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఒక ఎజెండా ప్రకారం గోబెల్స్ వారసుల్లాగా తెలంగాణ ఆర్థిక ప్రగతిపై దుష్ప్రచారం చేస్తున్నరు

# 3 రాష్ట్రాల్లో మోదీ పర్యటన

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన ఆదివారం మొదలవుతుంది. మధ్యప్రదేశ్ బీహార్ అసోం రాష్ట్రాల్లో 23 నుంచి 25 వరకూ ఆయన పర్యటన సాగుతుంది. మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌ను మోదీ శంకుస్థాపన చేస్తారు. ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను సోమవారంనాడు ప్రారంభిస్తారు. అసోంలో జుమోయిర్ బినాందిని కార్యక్రమంలో పాల్గొంటారు. అసోంలో టీ పరిశ్రమ, పారిశ్రామికీకరణ జరిగి 200 ఏళ్లు అయిన సందర్భంగా ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నారు.



మధ్యప్రదేశ్‌లో..

పీఎం పర్యటన వివరాల ప్రకారం, 23వ తేదీన ఆయన మధ్యప్రదేశ్‌లి ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు. మధ్యహ్నాం 2 గంటలకు బాగేశ్వర్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేస్తారు. 24వ తేదీ ఉదయం 10 గంటలకు భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను ప్రారంభిస్తారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ అంతర్జాతీయ సంస్థలకు సంబంధించిన అధికారులు, ఇండియాకు చెందిన 300 మందికి పైగా ప్రముఖ పారిశ్రామిక నేతలు తదితరులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటారు.

**బీహార్‌లో...**

ప్రధాని 24వతేదీ ఉదయం 2.15 గంటలకు బీహార్‌లోని భాగల్‌పూర్ చేరుకుంటారు. పీఎం కిసాన్ స్కీమ్ 19వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను విడుదల చేస్తారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడం, జాతికి అంకితం చేయడం చేస్తారు.

**అసోంలో..**

ప్రధాని 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు గౌహతి చేరుకుంటారు. మెగా ఝుమోయిర్ 2025 ప్రోగ్రాంలో పాల్గొంటారు. 25వతేదీ ఉదయం 10.45 గంటలకు గౌహతిలో జరిగే అడ్వాంటేజ్ అసోం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025లో పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు, పెట్టుబడిదారులు, విధాననిర్ణేతలు, పరిశ్రమ నిపుణులు, స్టార్టప్స్, విద్యార్థులు తదితరులు పాల్గొంటారు.

# ఆ విషయంలో మాతో ఆటలొద్దు

చెన్నై:తమిళులు భాష కోసం ప్రాణాలు వదిలారని, ఈ విషయంలో తమతో ఆటలొద్దని ప్రముఖ నటుడు మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎమ్) అధినేత కమల్‌హాసన్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్ఎన్ఎమ్ పార్టీ 8వ వ్యవస్థాపక దినం సందర్భంగా కమలహాసన్ మాట్లాడారు. 'తమిళులకు భాష చాలా ముఖ్యమైనది. మాతో ఈ విషయంలో ఆలలొద్దు.భాష కోసం ప్రాణాలు కూడా వదిలేశాం.మా పిల్లలకు కూడా ఏ భాష కావాలో తెలుసు.ఏ భాష కావాలో ఎంపిక చేసుకునే జ్ఞానం వారికి ఉంది'అని పరోక్షంగా కేంద్రం తీసుకువచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ)ని ఉద్దేశించి కమల్ వ్యాఖ్యానించారు. తమిళనాడులో రెండు భాషల విధానం అమలులో ఉండగా ఎన్ఈపీ కింద హిందీతో కలిపి మూడు భాషల విధానాన్ని అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. దీనిని అధికార డీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.ఎన్ఈపీ అమలు చేయకపోతే తమిళనాడుకు రావాల్సిన రూ.2152 కోట్ల సమగ్రశిక్షాఅభియాన్ నిధులు నిలిపివేస్తామని కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రదాన్ ఇప్పటికే హెచ్చరించారు. ప్రదాన్ చేసిన వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ సీఎం స్టాలిన్ ఇప్పటికే ప్రధాని మోదీకి లేఖ కూడా రాశారు. ఈ లేఖపై ప్రదాన్ తిరిగి స్పందించారు. తమిళనాడు ప్రభుత్వం రాజకీయాలు వదిలేసి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచించాలని సూచించారు. ఈ విషయమై తాజాగా ప్రధాని మోదీ కూడా పరోక్షంగా స్పందించారు. దేశంలో భాషల పట్ల శత్రుత్వం సృష్టించొద్దని కోరారు.



# మళ్లీ దడ పుట్టిస్తున్న చైనా

**బీజింగ్ :** చైనా రూపొదించిన రోబో డాగ్, డ్రోన్ మధ్య పోరాట వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు చైనా సైన్యం చేసిన విన్యాసాలు దానికి మరింత ఊతం ఇచ్చాయి. గురువారం(ఫిబ్రవరి20) చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (ఖఒం) న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ డిఫెన్స్ డ్రిల్‌లో లు, రోబోటిక్ డాగ్‌లను ప్రదర్శించారు. చైనా ఇప్పుడు ఇలాంటి రోబోటిక్ కుక్కలపై దృష్టి సారించింది. రక్షణ రంగంలో ముందుకు సాగడంతో పాటు సైన్యాన్ని బలోపేతం చేసే దిశగా దీనిని ఒక పెద్ద అడుగుగా అభివర్ణిస్తున్నారు.రోబోటిక్ డాగ్‌లు శత్రువులను ఎదుర్కోవడానికి వ్యూహాన్ని మెరుగుపరుస్తాయి. సైనికుల బలిదాన ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గత సంవత్సరం కూడా, చైనా తన సైన్యంలో భాగమైన రోబోటిక్ కుక్క లక్షణాలను పరిచయం చేసింది. అవి ఎలా పనిచేస్తాయో తెలుసా, చైనీయులకు ఎన్ని రకాల రోబోటిక్ కుక్కలు ఉన్నాయి, చైనా, కంబోడియా మధ్య ఉమ్మడి సైనిక విన్యాసాల వీడియో విడుదలైంది. రోబో డాగ్ సామర్థ్యాలను వీడియోలో చూపించారు. సరళంగా చెప్పాలంటే, శత్రువుల ఇళ్లలోకి ప్రవేశించి వారిపై దాడి చేయగల సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోట్ కుక్కలను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం జరిగితే తక్కువగా ఉంటుంది. చైనా ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో తన సైన్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు, రోబోట్ కుక్కలు దీనికి ఉదాహరణలు.చైనా రోబో కుక్కలు నడవగలవు. పరుగెత్తవచ్చు. దూకవచ్చు, అడుగడుగునా అడుగులు వేయవచ్చు. అవసరమైనప్పుడు దూకవచ్చు కూడా. అవి అస్సాల్ట్ రైఫిళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. చైనా సైన్యంలో రెండు రకాల రోబో కుక్కలు ఉన్నాయి. మొదటి కుక్క మరింత శక్తివంతమైనది. దీనికి అస్సాల్ట్ రైఫిల్ అమర్చారు. 50 కిలోల బరువున్న ఈ కుక్క తన లక్ష్యాన్ని ట్రాక్ చేస్తున్నప్పుడు తన దిశను కూడా మార్చుకుంటుంది. దాని లక్ష్యం దాని స్థానాన్ని మారుస్తుందని అనుకుందాం. అప్పుడు అది తన స్థానాన్ని మార్చుకుంటూనే తన లక్ష్యాన్ని గురి చూస్తుంది. రెండవ రోబో కుక్క బరువు 15 కిలోలు. దీనిని శత్రువుపై నిఘా పెట్టడానికి, కొన్ని నిర్దిష్ట విషయాలను గుర్తించడానికి ఉపయోగించవచ్చు.ఈ రోబోటిక్ కుక్కలను చైనీస్ స్టార్టప్ కంపెనీ యూనిట్రీ రోబోటిక్స్ అభివృద్ధి చేసిందని అనేక మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అయితే, ఆ కంపెనీ దానిని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సరఫరా చేయడానికి నిరాకరించింది. ఈ రోబోటిక్ కుక్కలను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారో చైనా సైన్యం కూడా స్పష్టం చేయలేదు.గత సంవత్సరం గోల్డెన్ డ్రాగన్ 2024 వ్యాయామంలో కూడా వీటిని ప్రదర్శించారు. ఈ సైనిక విన్యాసాలను చైనా, కంబోడియా సంయుక్తంగా 2024 మే 16 నుండి 30 వరకు నిర్వహించాయి. ఈ శిక్షణలో, చైనా సైన్యం తన బలాన్ని ప్రదర్శించింది. భూమిపై, ఆకాశంలో తన ఆధునిక ఆయుధాలను మోహరించింది. ఇప్పుడు మరోసారి చైనా రోబోటిక్ కుక్క వార్తల్లో నిలిచింది. గత నెలలో వైరల్ అయిన ఒక వీడియోలో, కుక్క డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.



# లౌడ్ స్పీకర్ బ్యాన్ చేశారని..

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో లౌడ్ స్పీకర్‌లను బ్యాన్ చేస్తూ స్థానిక అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఒక మౌలానా(మత పెద్ద) మసీదుపైకి ఎక్కి పెద్దగా అరుస్తూ, ముస్లిం సోదరులంతా నమాజ్‌కు రావాలని పిలుపునిచ్చారు. షాహీ జామా మసీదుపై జరిగిన ఈ ఉదంతానికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కోర్టు తీర్పు అనంతరం సంభాల్‌లోని అన్ని ప్రార్థనా ?స్థలాలు, మత ప్రదేశాలలో లౌడ్ స్పీకర్ల వినియోగాన్ని అధికారులు నిషేధించారు. అయితే ఇప్పుడు వీటిని ఉల్లంఘించినందున పోలీసులు ఆ మసీదుకు చెందిన ముగ్గురు మతపెద్దలపై కేసు నమోదు చేశారు. సంభాల్‌లోని షాహీ జామా ఇమామ్ మసీదు గత కొన్నాళ్లుగా వివాదాల్లో ఉంది. ఈ మసీదు ఉన్న ప్రాంతంలో గతంలో కల్కి ఆలయం ఉండేదని ఒక న్యాయవాది కోర్టులో దావా వేశారు. ఈ నేపథ్యంలో స్థానిక కోర్టు ఈ మసీదు సర్వేకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సర్వే రెండవ రోజున పెద్దసంఖ్యలో జనం మసీదు దగ్గరకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు జనానికి మధ్య వాగ్వాదం జరిగింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు మృతిచెందారు. 20 మంది పోలీసులతో పాటు పలువురు గాయపడ్డారు. నాటి నుంచి ఈ వివాదం రగులుతూనే ఉంది. ఇదే సమయంలో స్థానిక పరిపాలనా యంత్రాంగం అల్లర్లకు పాల్పడినవారిపై చర్యలు పట్టింది. సమాజ్‌వాదీ ఎంపీ బార్క్ కూడా ఈ వివాదాల్లో చిక్కుకున్నారు. ఇదిలావుండగా అక్రమ విద్యుత్ కనెక్షన్‌లను తొలగించేందుకు వెళ్ళిన బృందం ఒక పురాతన ఆలయాన్ని కూడా కనుగొంది. ఆలయం చుట్టూ ఒక బావిని కూడా వారు చూశారు. దీని తరువాత సంభాల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత మొదలయ్యింది. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జియావుర్ రెహమాన్ బార్క్ ఇంట్లో కొంత భాగం అక్రమ నిర్మాణం పరిధిలోకి వచ్చింది. దీంతో ఎంపీ ఇంటి మెట్లను సంబంధిత అధికారులు తొలగించారు.




## ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా ఆర్బీఐ మాజీ గవర్నర్



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మాజీ గవర్నర్ శక్తికాంత్ దాస్ నియమితులయ్యారు. శక్తికాంత్ దాస్.. ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెకట్రరీ2గా నియమించడానికి క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసింది., ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తాతా ఉత్తర్వులు ప్రకారం ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ శక్తికాంత్ దాస్ ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే పికె మిశ్రా సెప్టెంబర్ 11, 2019 నుండి ప్రధానమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ గా సేవలందించిన శక్తికాంత్ దాస్.. గతేడాది డిసెంబర్ రెండో వారంలో తన పదవికి వీడ్కోలు పలికారు.2018 నుంచి ఆయన ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నారు. ఆర్బీఐ గవర్నర్ గా ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా వైదొలిన క్రమంలో ఆ బాధ్యతల్ని శక్తికాంత్ దాస్ చేపట్టారు. 1980 తమిళనాడు క్యాడర్ కు ఐఏఎస్ అధికారి అయిన శక్తికాంత్ దాస్.. ఢిల్లీ సెయింట్ స్టెఫెన్స్ కాలేజ్ నుంచి మాస్టర్ డిగ్రీ చేశారు. అనంతరం బర్మింగమ్ యూనివర్శిటీ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పీజీ పూర్తి చేశారు. 2016లో మోదీ ప్రభుత్వం ' పెద్ద నోట్ల రద్దు' చేస్తూ నిర్ణయం తీసుకున్న సందర్భంలో ఆయన ఎకానామిక్ అఫైర్స్ సెక్రటరీగా ఉన్నారు.

## విరిగిన సీట్లో మంత్రి ప్రయాణంపై ఏఐని వివరణ కోరిన డీజీసీఏ



**న్యూఢిల్లీ:** భోపాల్ నుంచి ఢిల్లీకి ప్రయాణంలో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారంటూ ఎయిర్ ఇండియా నిర్వాకంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేయడంపై సివిల్ ఏవియేషన్ రెగ్యులేటర్ డీజీసీఏ తక్షణ చర్యలకు దిగింది. వెంటనే వివరణ ఇవ్వాలని ఎయిరిండియాను ఆదేశించింది. దీనికిముందు, ఎయిరిండియా విమానంలో తనకు ఎదురైన అనుభవంపై సోషల్ మీడియాలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి డబ్బులు తీసుకుని అరకొర సౌకర్యాలు కల్పించడం ప్రయాణికులను మోసగించడమేనని అన్నారు. ఎయిరిండియా నిర్వహణ టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత సేవలు మెరుగుపడాతాయని అనుకున్నానని, కానీ ఇది తన అపోహేనని అర్థమైందని అసహనం వ్యక్తం చేశారు. విమానం ఎక్కగానే తన సీటు విరిగి ఉండటం చూసి ఆశ్చర్యపోయానని అన్నారు. మరి కొన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని, కొందరు తమ సీట్లలో కూర్చోవాలని ఆఫర్ చేశారని చెప్పారు. అయితే వారిని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక విరిగిపోయిన సీటులోనే గంటన్నర ప్రయాణం చేశామని వివరించారు. కేంద్ర మంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ వెంటనే స్పందించింది. మంత్రికి కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరక్కుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

**రామ్మోహన్ నాయుడు స్పందన**

ఈ ఘటనపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు నాయుడు స్పందించారు. ఈ విషయమై ఎయిరిండియతో మాట్లాడామని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని చెప్పారు. మావైపు నుంచి డీజీసీఏ సైతం తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. మంత్రి శివరాజ్ సింగ్‌తో వ్యక్తిగతంగై మాట్లాడినట్టు చెప్పారు.

## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధం..



**ఢిల్లీ:** ఢిల్లీ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. ఈ నెల 24వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 24,25,27 వ తేదీల్లో ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. 24వ తేదీన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంతో పాటు, అదే తేదీ మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక జరుగనుంది. 25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం ఉటుంది. ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ జరుగనుంది. మరొకవైపు 25వ తేదీన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వంలో పెండింగ్ లో ఉంచిన కాగ్ రిపోర్ట్ ను సైతం అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 25, 27 తేదీల్లో కాగ్ రిపోర్ట్ పై చర్చించే అవకాశాలు కనబడుతున్నాయి. తాము అసెంబ్లీ తొలి సెషన్ లోనే కాగ్ రిపోర్ట్ ను అసెంబ్లీలో ప్రవేశపెడతామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కాగ్ రిపోర్ట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ నిధులను గత పాలకు దుర్వినియోగం చేశారని, ఎక్సైజ్ పాలసీలో అవతవకలు జరిగాయని కాగ్ నివేదిక పేర్కొన్న తరుణంలో దానికి ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ప్రతిపక్ష హెూదాలో ఉన్న బీజేపీ.. కాగ్ నివేదికపై పదే పదే పట్టుబట్టింది. కానీ అది చివరకు అసెంబ్లీకి రాలేదు. దాంతో ప్రస్తుత బీజేపీ సర్కారు కాగ్ నివేదికను అసెంబ్లీ సాక్షిగా బహిర్గతం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి



**నల్లగొండ :** సుదీర్ఘ విరామం తర్వాత పునఃప్రారంభమైన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. శనివారం ఉదయం ఎడవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా టన్నెల్ పైకప్పు 3 మీటర్ల మేర పడిపోయింది. దీంతో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని రక్షించిన తోటి కార్మికులు హుటాహుటిన జెన్‌కో హాస్పిటల్‌కు తరలించారు. పోలీసుల సాహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలోని రింగ్‌లు కిందపడటంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. దీంతో అందులో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మార్నింగ్ షిఫ్ట్‌లో 40 మంది కార్మికులు కార్మికులు పనిలోకి వెళ్లారు. ప్రమాదం అనంతరం సొరంగం నుంచి ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నారు. ఘటనా స్థలం వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఐదేండ్ల విరామం తర్వాత ఈ నెల 18న సొరంగం తవ్వకం పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. స్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఘటనా స్థలికి బయల్దేరారు. వారివెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. నల్లగొండ జిల్లాకు సాగు, తాగు నీరు అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ూఒఃఅ) సొరంగం ప్రాజెక్టును రూపొందించారు. 2005లో అప్పటి ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ప్రారంభించింది. 60 నెలల్లో పనులు పూర్తి చేయాలని నిర్దేశించారు. శ్రీశైలం నుంచి నల్లగొండ జిల్లాకు 30 టీఎంసీల కృష్ణా జలాలను తరలించాలన్నది ఈ ప్రాజెక్టు ఉద్దేశం. అయితే టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు, వరద సమస్యలతో పనులు ఆగుతూ సాగుతున్నాయి. కాగా, మొత్తం ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 9.559 కిలోమీటర్ల తవ్వకం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం ఆరుసార్లు పనుల గడువు పొడించింది. తాజాగా 2026 జూన్ వరకు పనులు పూర్తిచేయాలని నిర్దేశించారు. ప్రాజెక్టు అంచనాలను రూ.4,637 కోట్లకు పెంచారు. ఇప్పటిదాకా రూ.2646 కోట్లు ఖర్చుచేశారు. నల్లగొండలోని ఉదయ సముద్రం ప్రాజెక్టు కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగం. కాగా, సొరంగం పనులు పూర్తి చేస్తే జిల్లాలో 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగునీరు అందనుంది.

**మట్టిపెల్లలు విరిగి కార్మికులపై పడ్డాయి.**

ఫస్ట్ షిఫ్ట్‌లో భాగంగా సుమారు 50 మంది కార్మికులు సొరంగంలో పనులు చేసేందుకు వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఒక్కసారిగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి కార్మికులపై పడ్డాయి. టన్నెల్ నుంచి 50 మంది కార్మికుల్లో 42 మంది బయటకు రాగా.. మిగతా 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పంజాబ్, జమ్మూ, యూపీ, జార?ండ్‌కు చెందిన కార్మికులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. గుర్‌జీత్ సింగ్(పంజాబ్), సన్నీత్‌సింగ్ (జమ్ముకశ్మీర్), శ్రీనివాసులు (యూపీ), మనోజ్ రూబెన (యూపీ), సందీప్ (ఝార?ండ్), సంతోష్ (ఝార?ండ్), జట్కా హీరాన్ (ఝార?ండ్) గుర్తించారు. అయితే బోల్టులు ఊడిపోవడంతో సిమెంట్ సెగ్మెంట్‌లు కూలాయి. మట్టిపెళ్లలు విరిగిపడడంతో బురదలో కార్మికులు కూరుకుపోయారు. ఇప్పటి వరకు కార్మికుల ఆచూకీ లభ్యం కాలేదు. జనరేటర్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సొరంగ మార్గంలో దట్టమైన చీకటి, సహాయకచర్యలకు అంతరాయం నెలకొంది. సింగరేణి రెస్క్యూ టీం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

**కార్మికుల ఆచూకీ దొరకలేదు: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు చేరుకున్నారు. టన్నెల్ దగ్గర పరిస్థితిని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నకార్మికులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ బురదలో 8 మంది కార్మికులు కూరుకుపోయారని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గల్లంతైన కార్మికులు పంజాబ్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్ చెందిన వారని అన్నారు. బోల్టులు ఊడిపోవడంతో సిమెంట్ సెగ్మెంట్‌లు కూలాయని చెప్పారు. ఇప్పటి వరకు కార్మికుల ఆచూకీ దొరకలేదని అన్నారు. జనరేటర్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. సొరంగ మార్గంలో దట్టమైన చీకటి, సహాయక చర్యలకు అంతరాయం నెలకొందని చెప్పారు. సింగరేణి రెస్క్యూ టీం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు..

# బీసీలపై పెద్ద కుట్ర..

-మొదటిపేజీ తరువాయి

ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించుకున్నారు. కానీ మేము అలా చేయలేదు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశాం. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే. ఎస్సీల్లో 56 కులాలు ఉంటే 86 కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారు. మేము చేసిన సర్వేను కొందరు తప్పుపడుతున్నారు. ఎక్కడ తప్పు ఉందో చెప్పండి. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుల్లో కేసులు వేసి కులగణన ప్రక్రియను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉంటుంది. వారికి ఆ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేశాం

మోదీ బీసీ అని చెప్పుకుంటారు. 2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలి. బండి సంజయ్‌కు ప్రేమ ఉంటే ఆ లెక్కలు బయట పెట్టండి. బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందని బయట పెట్టడం లేదు. ప్రతీ రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తే దేశం మొత్తం చేయాల్సి వస్తుంది. బీసీల లెక్క తేలితే బీజేపీలో అధికారం చెలాయించే ఒకటి రెండు సామాజిక వర్గాలకు ఇబ్బంది అవుతుంది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు వారి వివరాలు నమోదు చేసుకోలేదు. 50 శాతం ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్ల భయం. అందుకే బీసీల సర్వేకు వారు సహకరించడం లేదు. కేసిఆర్ నాలుగు కేటగిరీల్లో లెక్కలు తీస్తే మేము ఐదు కేటగిరీల్లో వివరాలు తీశాం" అని రేవంత్ పేర్కొన్నారు.

"తప్పుడు లెక్కలు అని తప్పుడు మాట్లాడొద్దు. ఎక్కడ తప్పు జరిగిందో చెప్పండి. మేము పారదర్శకంగా సర్వే చేశాం. ఇది చరిత్రలో నిలిచి పోతుంది. మేము చేసిన సర్వే దేశానికే ఆదర్శం. సర్వే లెక్కలు బయట పెట్టొద్దని నా మీద కొందరు ఒత్తిడి కూడా తెచ్చారు. అయినా నేను పట్టించుకోలేదు. మన లెక్కలు తప్పని కొందరు తప్పుడు ప్రచారం చేస్తే మన వాళ్ళు మౌనంగా ఉండటం సరికాదు. రాహుల్ గాంధీ బీసీ కులగణనకు డిమాండ్ చేస్తే మోదీకి నష్టం. మోదీ పదవి పోతే బండి సంజయ్, కిషన్ రెడ్డి పదవులు పోతాయి. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, బండి సంజయ్, కిషన్ రెడ్డి సర్వే తప్పు అనడం కాదు. ఎక్కడ తప్పు ఉందో చూపించండి. ఇదంతా బీసీలపై జరుగుతున్న పెద్ద కుట్ర. సర్వే లెక్కల ప్రకారం ఎలా న్యాయం చేయాలని నేను ఆలోచిస్తున్నా"

సెకండ్ ఫేజ్ సర్వే పూర్తి అయిన తర్వాత దీనికి చట్టబద్ధత కల్పిస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు జనాభా లెక్కలలోనే లేరు. వారి ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టండి. లెక్కలు చెప్పకుండా ఫామ్ హౌస్ లో పన్నోడు మంచోడు. మీ లెక్కలు తీసిన నేను మంచోడిని కాదా. మీరు కూడా నన్ను విలన్‌గా చూస్తే ఎలా?. అసెంబ్లీలో సర్వేకు చట్టబద్ధత కల్పించే వరకే నా బాధ్యత.. దాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇక బీసీల మీదే ఉంది. బీజేపీకి నా డిమాండ్. కేంద్రం చేసే జనగణనలో కుల గణన చేయండి. నేను చెప్పిన లెక్కలు తప్పని తేల్చండి. మార్చి 10 వరకు అన్ని కుల సంఘాల సమావేశాలు పెట్టుకోండి. తీర్మానాలు చేయండి. బీసీల లెక్కలు మోదీ వద్దంటున్నారు కాబట్టే.. బండి సంజయ్ వద్దు అంటున్నారు.

"మనం చేసిన సర్వేకు ప్రజామోదం కూడా ముఖ్యం. అన్ని సామాజిక వర్గాల సమావేశాలు పెట్టీ తీర్మానాలు చేయండి. యూనివర్సిటీల్లో విద్యార్థులు సెమినార్ లు నిర్వహించండి. బలహీన వర్గాలకు ఇదే భగవద్గీత, ఇదే ఖురాన్, ఇదే బైబిల్. ఇంతకంటే మించిన పాలసీ డాక్యుమెంట్ ఏది లేదు." అని రేవంత్ పేర్కొన్నారు.

**రాహుల్ గాంధీ ఆశయం మేరకే...!**

బీసీ కులగణన ఒక సాహసోపేత నిర్ణయమని, రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్ర కులగణన చేపట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కులగణన చేపట్టడం ద్వారా తమ ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

రాహుల్ గాంధీ సుమారు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని, సోనియా గాంధీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తెలంగాణను ఇచ్చారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే



ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. త్రికరణ శుద్ధిగా లెక్కలు తేల్చామని, వందేళ్లలో జరగని దానిని 100 శాతం సరైన లెక్కలను తేల్చామని ఆయన అన్నారు.

ఈ సర్వే పూర్తి పారదర్శకంగా జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారుల ద్వారా, మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించామని తెలిపారు. సుమారు కోటీ పన్నెండు లక్షల కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. న్యాయపరంగా, చట్టపరంగా, నిబంధనలకు లోబడి సర్వే చేసినట్లు చెప్పారు. 96.9 శాతం మంది సర్వేలో పాల్గొనగా, 3.1 శాతం మంది పాల్గొనలేదని తెలిపారు. కొంతమంది నాయకులు కులగణనకు దూరంగా ఉన్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో నాలుగు విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పగా, తాజా సర్వేలో 5 విభాగాలు ఉన్నట్లు చెప్పారు. ముస్లింలలోని ఓబీసీలను నాడు ప్రత్యేకంగా చెప్పలేదని ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన అవశ్యకత ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

రాహుల్ గాంధీ ప్రధాని అయితే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని జోస్యం చెప్పారు. కులగణన జరగకపోతే బీసీలు నష్టపోతారని హెచ్చరించారు. మంచి చేసిన తనను రాళ్లతో కొడతామంటే నష్టపోయేది బీసీలే అన్నారు.

బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశం కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. "బీసీ మిత్రులకు నా విజ్ఞప్తి. మీ కోసం నేను నా శక్తి మేరకు సాహసం చేశా. దీనిని సొంతం చేసుకోవాల్సిన బాధ్యత మీదే" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## చంద్రబాబు చేతిలో రేవంత్ కీలు బొమ్మ

**నిజామాబాద్ :** బనకచర్ల ప్రాజెక్టు వెనుక కుట్ర దాగి ఉందని, ప్రజా భవన్ లో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం తర్వాత చంద్రబాబు ప్రకటన చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. నిజామాబాద్ పసుపు మార్కెట్ యార్డును ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా పసుపు రైతుల సమస్యలు, పసుపు ధరలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు ప్రజా భవన్ లో సమావేశం అనంతరం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు చేపడుతామని ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాతనే ఈ ప్రకటన వచ్చింది. గోదావరి నుంచి 200 టీఎంసీలు తరలించడానికి ఏపీ బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోంది. తెలంగాణ దగ్గరి నుంచి నీటిని ఏపీ ఎత్తుకపోతుంటే చేతకాని సీఎం రేవంత్ రెడ్డి చూస్తూ నిలబడ్డారు. ఎందుకంటే నోట్ల బ్యాగుతో దొరికిన రేవంత్ రెడ్డి జుట్టు ఏపీ సీఎం చంద్రబాబు చేతిలో ఉంది. చంద్రబాబుకు కేంద్రం మద్దతు ఉంది. అందుకే కేంద్రం, ఏపీ ఎలా చెబితే రేవంత్ రెడ్డి అలా ఆడతారు. తెలంగాణ మంచి కోరినట్లయితే చంద్రబాబు ప్రాజెక్టు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖ ఎందుకు రాయడం లేదు. రాష్ట్రానికి నష్టం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టుల్లో కేసులు వేయకపోవడంతో అనుమానాలు నిజమయ్యాయి. ఆనాడు ఏపీ ప్రాజెక్టులు చేపడితే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతుల కంటే చంద్రబాబుపై ఎక్కువ ప్రేమ ఉందా ? ఈ విధంగా గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా ?. రాష్ట్ర రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి ఇచ్చి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా ?. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి రాయాలి. అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయాలి. కేంద్రం నామమాత్రంగా పసుపు బోర్డు ఏర్పాటు ఏర్పాటు అంటూ గెజిట్ జారీ చేసింది. ఆ పసుపు బోర్డుకు చట్టబద్ధత లేదు. కనుక పసుపు ధరలు పడిపోయే అవకాశం ఉంది. ఒకవేళ పసుపు బోర్డుకు చట్టబద్ధత ఉంటే బయటి దేశాల నుంచి నాసిరకం పసుపు దిగుమతులు తగ్గుతాయి. స్థానిక రైతుల పసుపునకు మంచి రేటు లభిస్తుంది. నాలుగైదు రోజులు ఎదుచూసినా పసుపు కొనడం లేదు. సిండికేట్ గా మారి పసుపు ధర తగ్గిస్తున్నారు. ఎంత నాణ్యత ఉన్నా పసుపునకు ధర లభించడం లేదు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పసుపునకు 12 వేల కనీస ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. దాని కంటే తక్కువ ధర ఉంటే బోనస్ రూపంలో మిగతా డబ్బును ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పసుపుకు తక్షణమే బోనస్ ప్రకటించాలని మా డిమాండ్. పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, కనీస మద్దతు ధర ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. మార్చి 1వ తేదీలోపు పసుపు పంటకు బోనస్ ప్రకటించకపోతే జిల్లా కలెక్టరేట్ ను దిగ్బంధిస్తాం' అని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ ఖర్మ తనపై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. 'ఆఖరికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా రేవంత్ తీరు మారలేదని,

## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. సి ఎస్ ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీ జీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సర్వేతో బీఆర్ఎస్ కు నష్టం**

**హైదరాబాద్ :** ప్రజా భవన్ లో బిసి నేతల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రతి ఇంటికి ప్రచారం చేయండి. ఈ దేశంలో ఇప్పటివరకు బీసీ జన గణన సైంటిఫిక్ గా తేల్చలేదు.. మొదటిసారి తేల్చింది తెలంగాణ ప్రభుత్వమే నని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసి జన గణనను ఏ సర్వే తోనూ పోల్చలేరు. 2011లో జరిగిన జన గణన లో కేవలం ఎస్సీ, ఎస్టీ, ఇతర జనాభా లెక్కలే తేల్చారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అధికారికం కాదు. దానిని క్యాబినెట్లో పెట్టలేదు, శాసనసభలో చర్చకు పెట్టలేదు. కాబట్టి అది చెల్లుబాటు కాదు. దేశంలో మొదటిసారి బీసీ జనాభాను అధికారికంగా లెక్క తేల్చి ముద్ర వేశాం. దీనిని ఆయా వర్గాల ప్రయోజనం కోసం ఎలా ముందుకు తీసుకువెళ్లాలనేది బీసీ ప్రజా ప్రతినిధులు, సంఘాలు ఆలోచన చేయాలి. బీసీ సర్వే అధికారికంగా జరగడం మూలంగా టిఆర్ఎస్ కు నష్టం. కాబట్టి సర్వే బాగాలేదని ప్రచారం చేసి బీసీ లబ్ధిదారులకు ప్రయోజనం దక్కకుండా ఆ పార్టీ రాజకీయం చేస్తుంది. తెలంగాణలో బీసీ సర్వే విజయవంతం అయితే దేశవ్యాప్తంగా చేయాల్సి వస్తుంది. బిజెపి పై ఒత్తిడి పెరుగుతుందని ఆ పార్టీ నేతలు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి ఉన్నప్పటికీ. రాహుల్ గాంధీ నా నాయకుడు ఆయన ఏ జెండానే నా ఎజెండా. నాకు వచ్చిన ఉద్యోగాన్ని సామాజిక న్యాయం చేయడానికి ఉపయోగిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. వారికి నా అభినందనలు. సర్వే పారదర్శకంగా జరగాలని, ఈ అంశాన్ని సీరియస్గా తీసుకోవాలని, ఎక్కడ రాజీ పడవద్దని ప్రణాళిక శాఖ చూస్తున్న నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. సర్వేపై ఎవరు ఏ ప్రశ్న అడిగినా అధికారికంగా సమాధానం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అన్ని ఆధారాలు అధికారికంగా నిక్షిప్తం చేశాం. 8 కోట్ల పేజీలకు పైబడిన సమాచారం సర్వే ద్వారా సేకరించామని అన్నారు.

## రేవంత్ రెడ్డి దివాళాకోరు.. అబద్దాల రాయుడు

**హైదరాబాద్ :** తెలంగాణ ఆర్థిక ప్రగతిపై ముఖ్యమంత్రి రేవంత్ మూతి మీద తన్నెటట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వాస్తవాలు చెప్పారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మోడీ తలకిందులుగా తపస్సు చేసినా, రాహుల్ గాంధీ వంద జోడో యాత్రలు చేసినా కేసీఆర్ లెక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేరన్నారు. తెలంగాణ దివాళా తీసిందని రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్దాలే అని స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే స్టేట్ స్టాటిస్టికల్ అట్లాస్ నివేదికలో ఒప్పుకుందన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ గత 15 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఒక ఎజెండా ప్రకారం గోబెల్స్ వారసుల్లాగా తెలంగాణ ఆర్థిక ప్రగతిపై దుష్ప్రచారం చేస్తున్నరు. రాష్ట్రం దివాలా తీసింది అని రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పాడు. రేవంత్ రెడ్డి లాంటి దివాలా కోరు ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి చెప్తున్నవి అబద్దాలని బట్టి విక్రమార్క ఫిబ్రవరి 17 నాడు ఒక సమగ్ర నివేదికను విడుదల చేశారు. ష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా విడుదల చేసిన నివేదిక అది. రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధాలను తిప్పికొడుతూ, సమగ్రమైన నివేదిక ఇచ్చినందుకు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడి ముఖ్యమంత్రి తెలంగాణ పరువు తీస్తున్నాడు. కేసీఆర్ కి మంచి పేరు వస్తుందని తెలుసుకుని వెబ్సైట్ నుంచి రిపోర్టును డిలీట్ చేసింది ఈ ప్రభుత్వం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇన్ని రోజులు కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ పచ్చి అబద్దాలని ఈ నివేదిక తో తెలుస్తుంది. తలసరి ఆదాయంలో 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో 10వ స్థానంలో ఉంది. 2023 నాటికి తలసరి ఆదాయంలో భారత దేశంలోనే నంబర్ వన్ స్థానంలో తెలంగాణ ఉందని ఈ నివేదిక చెప్తుంది. 2014- 15లో దేశ తలసరి ఆదాయం సగటు 86,000 ఉంటే తెలంగాణ తలసరి ఆదాయం 1,24,000 ఉండేది. ఈ నివేదిక ప్రకారం భారతదేశం మొత్తం సగటు కంటే రెండు రెట్లు ఎక్కువగా తెలంగాణ తలసరి ఆదాయం సగటు ఉంది. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో సంపద ఎలా పెరిగింది ? ఎలా అభివృద్ధిలో పురోగమించింది? ఎలా దేశానికి ఆదర్శంగా మారిందో ఈ నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణ దివాలా తీసింది అని దివాలాకోరు మాటలు మాట్లాడిన సన్నాసుల నోర్లు మూయించే విధంగా ఈ నివేదిక వాస్తవాలను బయటపెట్టింది. తలసరి ఆదాయంలో మాత్రమే కాదు జిడిపిలో భారతదేశానికి కాంట్రిబ్యూటర్ గా దేశానికి ఏ విధంగా అన్నం పెడుతుందో ప్రగతిశీల విధానాలతో, కులం మతం పంచాయతీలు లేకుండా తెలంగాణ ఎలా పురోగమించిందో , ఎట్లా సంపద సృష్టించిందో ఈ నివేదిక తెలియజేస్తుంది. 2013 -14 లో భారతదేశ జిడిపిలో తెలంగాణ వాటా నాలుగు శాతంగా ఉంటే, కెసిఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోయే సమయానికి అది పెరిగి 5.1 శాతంగా ఉందని నివేదిక స్పష్టం చేసింది. మనకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న దానికంటే మనమే ఈ దేశానికి రెట్టింపు ఆదాయాన్ని ఇస్తున్నామని అన్నారు.

## సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా

-మొదటిపేజీ తరువాయి



బీజేపీ వ్యతిరేకం కాదు. రిజర్వేషన్‌లను స్వాగతిస్తాం. ముస్లింలను బీసీ జాబితాలో చేరిస్తే వ్యతిరేకిస్తాం. బీజేపీ తో బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధాలు లేవు. కాంగ్రెస్‌తో కలిసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. గతంలో అనేక సార్లు బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చింది. జిల్లా అధ్యక్షుల నియామకాల ప్రక్రియ తర్వాతే రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక" ఉంటుందని కిషన్‌రెడ్డి తెలిపారు. 14 నెలల్లో కాంగ్రెస్ ప్రజలకు ఓరగబెట్టింది ఏమీ లేదు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు శాసన మండలి ప్రాధాన్యతను తగ్గించాయి. ప్రజా సమస్యల పోరాటానికి శాసన మండలి వేదిక. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. ముస్లింలను బీసీ లో చేర్చే కుట్ర జరుగుతుంది. దానికి వ్యతిరేకం" అని కిషన్‌రెడ్డి చెప్పారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో మేలు..





**పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో ఇంటర్ కాలేజిట్ క్రీడలు,సాహితీ,సాంస్కృతిక పోటీలు..**

**రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో మేలు అని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు.పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయ మూడవ ఇంటర్ కాలేజిట్ క్రీడా,సాహితి, సంస్కృతిక పోటీలను శనివారం రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ...క్రీడా పోటీలను పోటీ స్ఫూర్తితో ఆడాలని క్రీడల్లో గెలుపు ఓటమి సమానమని ఆయన అన్నారు.క్రీడలతో మానసిక స్థైర్యాన్ని పెంపొందించు కోవాలన్నారు.క్రీడా పోటీలు వ్యాయామంతో సమానమని తెలిపారు.ప్రతి దేశం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. దేశ ప్రతిష్టతకు చిహ్నంగా ప్రపంచ దేశాలు క్రీడలను ప్రోత్సహిస్తున్నాయన్నారు. పోటీతత్వం ఉన్నప్పుడే మనం నిర్దేశించుకున్న లక్ష్యాలని, ఉత్తమ ఫలితాలని అందుకోగలుగు తామని, అనుకున్న లక్ష్యం అందుకోలేకపోయినా నీరుగార కుండా మరింత దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరికి గెలుపు ఉండదని అసలు క్రీడల్లో పాల్గొనడమే మొదటి విజయం అని తెలియజేశారు. విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ. క్రీడలతో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని, క్రమశిక్షణ, టీంవర్క్, మానసిక ఆరోగ్యం పెంపొందించడంలో క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు.డీనో ఫ్యాకల్టీస్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులకు, సిబ్బందికి చదువుతోపాటు శారీరక దృఢత్వం ఎంతో ముఖ్యమని, అందుకోసం తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ఆస్వాదించాలని కోరారు.డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఫిట్నెస్ కు క్రీడలు ఎంతో దోహదపడతా యని,క్రీడల వలన డోపమైన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అయి శారీరక,మానసిక ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని కలగజేస్తుందని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్, చెస్,అథ్లెటిక్ ఈవెంట్స్ తోపాటు సాహితీ, సాంస్కృతిక పోటీలు 22 నుంచి 25 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి తెలియజేశారు.ఈ క్రీడల్లో పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్, మామునూరు, కోరుట్ల,కామారెడ్డి ,పెబ్బేరు కళాశాలల నుండి 250 విద్యార్థినీ విద్యార్థులు,100 బోధన సిబ్బంది,75 బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేవలం రూ.4,250 తో శ్రీలంక టూర్..






## తిరిగి ప్రారంభమైన శ్రీలంక షిప్..

## తమిళనాడులోని నాగై నుంచి శ్రీలంక

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22** అందమైన ప్రకృతి అందాలకు నిలయం శ్రీలంక. భారత్ నుండి ఆ దేశానికి కేవలం రూ.4,250 లతో చేరుకోవచ్చు.ఎలాగో తెలుసుకుందాం.. పొరుగుదేశం శ్రీలంక ప్రకృతి అందాలతో నిండిఉంటుంది. అందువల్లే మన దేశంనుండి శ్రీలంక సందర్శనకు చాలామంది ప్రకృతి ప్రేమికులు వెళుతుంటారు.అయితే సముద్ర అందాలను ఆస్వాదిస్తూ శ్రీలంకకు వెళ్లడం ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది. కేవలం రూ.4,250 కే తమిళనాడు నుండి శ్రీలంకకు షిప్ లో వెళ్లవచ్చు..తమిళనాడులోని నాగై నుంచి శ్రీలంకలోని కాంకేసంతురైకి ప్యాసింజర్ షిప్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్‌ను 2023లో ప్రధాని నరేంద్ర మోదీ స్టార్ట్ చేశారు.ప్రతి సంవత్సరం వాతావరణం అనుకూలించక నవంబర్, డిసెంబర్,జనవరి నెలల్లో ఈ షిప్ సర్వీస్‌ను తాత్కాలికంగా ఆపేస్తారు.ఆ తర్వాత మెయింటెనెన్స్ పనులు పూర్తిచేసి తిరిగి ప్రారంభిస్తారు.ఇలా సుభమ్ కంపెనీకి చెందిన "శివగంగ" షిప్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ నాగై పోర్టు నుంచి శనివారం తిరిగి ప్రారంభమైంది.ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 6 గంటలకు పోర్టుకు వచ్చిన ప్యాసింజర్లను అధికారులు చెక్ చేశాక షిప్‌లోకి ఎక్కించారు.ఇలా షిప్‌లోకి చేరుకున్న ప్రయాణికులకు సిబ్బంది రోజా పువ్వులు ఇచ్చి సాదర స్వాగతం పలికారు.నాగై నుంచి శివగంగ షిప్‌లో 83 మంది ప్యాసింజర్లు ఉదయం శ్రీలంకకు వెళ్లారు.అలాగే మధ్యాహ్నం శ్రీలంకలోని కాంకేసంతురై నుంచి నాగైకి బయలుదిన షిప్‌లో 85 మంది ప్యాసింజర్లు ఇండియాకు వచ్చారు.ప్యాసింజర్లను అట్రాక్ట్ చేసేందుకు శ్రీలంకకు వెళ్లడానికి ఒకవైపు టికెట్ ధర 4250 రూపాయలు, రెండువైపులా కలిపి 8,500 రూపాయలుగా ఫిక్స్ చేశారు.ఈ షిప్ లో ప్రయాణించే ప్యాసింజర్లకు ఉదయం,మధ్యాహ్నం భోజనం ఫ్రీగా ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు.ఒక ప్యాసింజర్‌కు 10 కిలోల వరకు సామాన్లు ఫ్రీగా తీసుకెళ్లొచ్చు.ఎక్కువ లగేజ్ ఉంటే కిలోకు 50 రూపాయలు చొప్పున ఛార్జ్ చేస్తారు. శ్రీలంక,ఇండియా మధ్య మంచి సంబంధాలు ఏర్పడాలనే ఈ షిప్ సర్వీస్‌ను స్టార్ట్ చేసినట్లు షిప్ కంపెనీ డైరెక్టర్ సుభశ్రీ సుందర్‌రాజ్ చెప్పారు. త్వరలోనే 250 మంది వెళ్లగలిగే ఫాస్ట్ షిప్‌ను కూడా స్టార్ట్ చేయబోతున్నట్లు తెలిపారు.

# సజ్జనార్ సార్... సారీ... ఇంకెప్పుడు చేయను

**హైదరాబాద్ :** నాని సారీ చెప్పాడు. ఇకపై అలాంటి పనులు చేయనంటూ ప్రామిస్ కూడా చేశాడు. అంతేకాదు తన ఫాలోవర్స్ తో పాటు, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు సైతం తనను క్షమించాలని వేడుకున్నాడు. అసలేం జరిగిందంటే..సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారి భరతం పడుతున్న విషయం తెలిసిందే. తక్కువ కాలంలో డబ్బులు సంపాదించవచ్చని పలువురు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో, అమాయకులైన ప్రజలను అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ పలు వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. ఎందరో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల దారుణాలకు బలైన ఘటనలు సైతం ఉన్నాయి. అటువంటి వారిని అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిని పలుమార్లు హెచ్చరించారు.ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్ల వీడియోలను పోస్ట్ చేస్తూ ఇటువంటి ప్రకటనల పట్ల తస్మాత్ జాగ్రత్త అంటూ సజ్జనార్ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. తాజాగా వైజాగ్ కు చెందిన మత్స్యకారుడు నాని విడుదల చేసిన ఓ బెట్టింగ్ ప్రమోషన్ కు చెందిన వీడియోను ఆయన ఎక్స్ ఖాతా ద్వారా ట్వీట్ చేశారు. ఇలాంటి మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనితో వైజాగ్ నానికి పలువురు బ్యాడ్ కామెంట్స్ చేయడంతో పాటు, ఇటువంటి వాటిని ప్రచారం చేసి యువతను దెబ్బతీయొద్దంటూ కోరారు.సజ్జనార్ లాంటి పోలీసు అధికారి వీడియో పోస్ట్ చేయడంతో నానిపై నెటిజన్ల నుండి విమర్శల వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో నాని ఓ వీడియోని విడుదల చేశాడు. బెట్టింగ్ యాప్ లను ప్రమోషన్ చేసి తాను తప్పు చేశానని నాని ఒప్పుకున్నాడు. తాను చదువుకోలేదని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ప్రమోట్ చేసే విధానం చూసి మోస పోయానన్నాడు. ఇలాంటి ప్రమోషన్స్ చేయడాన్ని తాను తప్పుగా భావిస్తున్నట్లు వీడియో విడుదల చేశాడు. ఇకనుండి బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేయనని చెప్పుకొచ్చాడు. తనను ఫాలో అవుతున్న ఫాలోవర్స్ ను మోసం చేయడం తప్పుగా భావించానని, సరైన సమయంలో పోలీస్ అధికారి సజ్జనార్, తనను అప్రమత్తం చేశారని నాని అన్నాడు. ఎంతో మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను ఇక నుండి తాను ప్రమోట్ చేయనని ప్రకటించాడు. అంతేకాకుండా సోషల్ మీడియా ఫాలోవర్స్ కు సారీ చెబుతూ నాని ఆవేదనకు గురయ్యాడు. నాని విడుదల చేసిన వీడియోను సజ్జనార్ పోస్ట్ చేసి బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ చేయనంటూ ప్రకటించడంపై అభినందిస్తూ.. మిగిలిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు మారకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు. ఎందరో అమాయకులు బెట్టింగ్ యాప్ లకు బలవుతున్న పరిస్థితులలో, సజ్జనార్ స్పందిస్తూ.. యువతను చైతన్య పరచడంపై నెటిజన్స్ అభినందనలు తెలుపుతున్నారు.



# సంపాదకీయం

## విద్య, పరిశోధన రంగానికి చేయూత

భారత ప్రభుత్వం ప్రారంభించిన 'ఒన్ నేషన్- వన్ సబ్‌క్రిప్షన్' (ఒఎన్ఒఎస్) పథకం అనేది. విద్యా పరిశోధనా రంగాన్ని ప్రజాస్వామ్యీకరణకు ఉపయోగపడే గొప్ప సాధనా సంపత్తి. ఇది దేశంలో జ్ఞాన సమగ్రతకు, నూతన పరిశోధనా ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడానికి ఒక మైలురాయిగా చరిత్ర లో నిలిచిపోతుంది. ఈ పథకం ద్వారా దేశంలోని విద్యార్థులు, పరిశోధకులు, ఫ్యాకల్టీ సభ్యులు అంతర్జాతీయ స్థాయిలోని అకాడమిక్ జర్నల్స్‌ను ఇతర పరిశోధనా వనరులను ఏకీకృతంగా అందుకోవడానికి అవకాశం కల్పించబడింది. ఈ పథకం 2025 జనవరి 1న ప్రారంభించబడింది. ఇది భారతదేశ పరిశోధనా నేపథ్యాన్ని గణనీయంగా మార్చివేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం ఏమిటంటే, అన్ని విద్యా సంస్థలకు, అలాగే పరిశోధనా కేంద్రాలకు అత్యధిక నాణ్యత గల పరిశోధనా వనరులను అందించడం. చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సంస్థలకు కూడా ప్రపంచస్థాయిలోని పరిశోధనా వనరుల లభ్యత కల్పించడం ద్వారా, జ్ఞాన సముపార్జనా అంతరాలను తొలగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఇది ఒకేసారి అనేక సంస్థలకు సమాచార వితరణకు సమాన అవకాశాలను అందిస్తుంది. ఈ సంస్థ ద్వారా అతి తక్కువ ఖర్చుతో, అత్యధిక జ్ఞాన సముపార్జనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే పరిశోధనా రంగంలో రీసర్చ్ స్కాలర్లకు అవసరమైన అనంత సమాచారం వివిధ వనరుల ద్వారా లభిస్తుంది. వివిధ శాఖల్లో పరిశోధనలు సమాంతరంగా జరుపుకోవచ్చు. వివిధ శాస్త్రాలలో జరిగే పరిశోధనలకు అవసరమైన సమాచారం ఒకే చోట లభించట వల్ల డేటా కలెక్షన్‌కు వెచ్చించవలసిన ఆర్థిక వనరులను పొదుపు చేసి, అవసరమైతే ఆ మిగులను ఇతర కీలక రంగాలకు మళ్లించడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా, ఈ పథకం వివిధ అకాడమిక్ రంగాలకు అవసరమైన వనరుల లభ్యతను అందించడం ద్వారా, ఇంటర్ డిసిప్లీనరీ రంగాలలో అధ్యయనాలను ప్రోత్సహిస్తుంది. ఇది పరిశోధకులకు విస్తృత దృక్కోణాలలో సమాచారం అన్వేషించడానికి, వినూత్న పరిశోధనల ఫలితాలను ఆవిష్కరించటానికి నూతన మెథడాలజీ రూపాలను (మోడల్స్‌ను) రూపొందించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ పథకం అమలును వివిధ దశల్లో చేయటానికి ముందుగానే నిర్దిష్ట ప్రణాళికలు చేయాల్సి ఉంటుంది. మొదటి దశలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడుస్తున్న అన్ని ఉన్నత విద్యా సంస్థలను, అలాగే పరిశోధనా సంస్థలను, వాటి ప్రయోగశాలలకు వనరుల లభ్యత అందించబడుతుంది. రెండవ దశలో ప్రైవేట్ విద్యాసంస్థలకు, పబ్లిక్- ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ద్వారా ఈ పథకాన్ని విస్తరించడం కోసం ప్రణాళిక సిద్ధం చేయబడింది. చివరి దశలో ప్రజా గ్రంథాలయాల ద్వారా సాధారణ ప్రజలకు కూడా ఈ వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా స్వతంత్ర పరిశోధకులకు, స్వతహా జ్ఞానాన్వేషకులకు కూడా ప్రపంచ స్థాయిలోని అకాడమిక్ వనరులను సమర్థవంతంగా ఉచితంగా ఉపయోగించుకోవచ్చు. ఈ పథకం విస్తృతి, పరిధి చాలా ఆకర్షణీయంగా ఉంది. ఇది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ వంటి వివిధ రంగాలలో 13,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ జర్నల్స్ కవరేజ్ కలిగి ఉంది.ఈ పథకం కీలక విజయాలలో ఒకటి ఏమిటంటే, ఎల్సెవియర్, స్ప్రింగర్ నేచర్, వైలీ, టేలర్ ఫ్రాన్సిస్, (ఐఇఇఇ) వంటి 30 ప్రముఖ అంతర్జాతీయ ప్రచురణ సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడం. ఈ ఒప్పందాల ద్వారా, ఒక్కో సంస్థ ప్రత్యేకంగా జర్నల్ సబ్‌స్క్రిప్షన్లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, అన్ని సంస్థలకు సమాన ప్రాప్యత కల్పించబడుతుంది. ఈ పథకం ప్రయోజనాలు పరిశోధనా వనరులకు లభ్యత విలువ చాలా ఎక్కువ.ఈ సంస్థ విద్యార్థులకు, ఫ్యాకల్టీ సభ్యులకు తాజా అకాడమిక్ జ్ఞానాన్ని అందించడం ద్వారా భారతదేశ పరిశోధనా సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. అలాగే పరిశోధనా ఫలితాల నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది ముఖ్యంగా ద్వితీయ, తృతీయ స్థాయి నగరాలలోని సంస్థలకు, ప్రజలకూ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక్కడ ఖరీదైన అరుదైన పరిశోధనా ఫలితాలను ప్రచురించే జర్నల్స్ దొరుకుతాయి. అంతేకాకుండా, ఈ పథకం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి) 2020లో పేర్కొన్న లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది. ఇది పరిశోధనలకూ, వినూత్న ఆవిష్కరణకు జాతీయ అభివృద్ధికి దోహదపడే కీలక అంశాలు, అవకాశాలు విస్తృతంగా లభిస్తాయి. ఈ సంస్థ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎఎన్ఆర్ఎఫ్) లక్ష్యాలతో కూడా అను సంధానం చేయబడి వాటి కార్యక్రమాలను సమన్వయం చేస్తుంది. ఇది భారతదేశంలో బలమైన పరిశోధనా సంస్కృతిని ప్రోత్సహించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం మరొక ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ఇది ఖర్చు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేంద్రీకృత సబ్‌స్క్రిప్షన్ల ద్వారా ప్రభుత్వం ప్రచురణ సంస్థలతో మెరుగైన ఒప్పందాలను చేసుకోగలుగుతుంది. తద్వారా విద్యా వ్యవస్థపై మొత్తం ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. ఈ పథకం ద్వారా సేవింగ్ చేసిన డబ్బును పరిశోధన, అభివృద్ధికి అవసరమైన ఇతర కీలక రంగాలకు మళ్లించవచ్చు. అంతర్జాతీయ సంస్థల సహాయ సహకారాలను కూడా తీసుకొని జ్ఞాన-భాగస్వామ్య సంస్కృతిని పెంపొందించడానికి దోహదం చేస్తుంది. ఈ పథకం అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రశంసలు అందుకుంది. పరిశోధనా లభ్యతను జాతీయ స్థాయిలో అందించడానికి భారతదేశం చేసిన కృషిని ప్రపంచవ్యాప్తంగా నిపుణులు, విధాన రూపకర్తలు ప్రశంసించారు. ఈ పథకం అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలకు కూడా ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది, ప్రత్యేకించి ఖరీదైన జర్నల్ సబ్‌స్క్రిప్షన్ల వల్ల పరిశోధన ప్రగతి అడ్డుపడుతున్న దేశాలకు ఈ పథకం యొక్క భవిష్యత్ అవకాశాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి. కానీ దీని దీర్ఘకాలిక విజయం కోసం నిరంతర పర్యవేక్షణ అవసరం. పరిశోధకులు ఇతర సంస్థల నుండి సాధారణ అభిప్రాయాలు సేకరించడం ద్వారా, లభ్యమయ్యే సేవల విధానాలను మెరుగుపరచడం సాధ్యమవుతుంది. మెరుగైన సబ్‌స్క్రిప్షన్ల ఒప్పందాలను చేసుకోవడం సాధ్యమవుతుంది. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ కృత్రిమ మేధస్సు ఆధారిత పరిశోధనా సాధనాలు, అధునాతన డిజిటల్ లైబ్రరీలను ఈ పథకంలో ఏకీకృతం చేయడం ద్వారా దాని ప్రభావాన్ని మరింత పెంచవచ్చు. ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ జ్ఞాన ఆర్థిక వ్యవస్థలో పరిశోధనకు సమాన ప్రాప్యత ఇప్పుడు ఒక విలాసవంతమైన అంశం కాదు, అవసరమైన అంశం.

# బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి సమస్యలను పరిష్కరించాలి





## డైరెక్టర్ కు వినతి పత్రం అందించిన జేఏసీ నాయకులు టి.మణిరామ్ సింగ్

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకురావాలని వామపక్ష పార్టీల నాయకులు కోరుతూ సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మణిరామ్ సింగ్,జేఏసీ నాయకులు మాట్లాడుతూ. ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత ఉందన్నారు.అన్ని వార్డులలో కార్మికులకు వారి కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ఆసుపత్రి అభివృద్ధికై గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఫిజీషియన్లు సంబంధిత స్పెషలిస్టులు తగినంత సిబ్బంది మందుల కొలత తదితర సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేసిన సందర్భంగా జేఏసీకి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కి సీఎంకి వినతి పత్రాలు అందించినామని వారు ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేరలేదని వెంటనే కార్మికులకు న్యాయం జరిగేటట్టుగా బెల్లంపల్లిలో ఫిజీషియన్స్ సంబంధిత వైద్యులకు వెంటనే నియమించి కార్మికులకు అన్ని సమస్యలు ఇక్కడే పరిష్కారం అయ్యేటట్టుగా చూడాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఈమనీరామ్ సింగ్, మహేందర్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ సొసైటీలో మూడో రోజు విచారణ..



**రామాయంపేట,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** కోనాపూర్ సొసైటీలో శనివారం మూడవ రోజు విచారణ కొనసాగింది.ఈ సందర్భంగా విచారణ అధికారి మాట్లాడుతూ.. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఆదర్శవంతమైన సొసైటీగా పేరొందిన కోనాపూర్ సొసైటీలో గతంలో వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలపై అధికారులు గ్రామంలో గత మూడు రోజుల నుండి విచారణ చేపట్టారు.ఈ మేరకు కోనాపూర్ గ్రామంలో గల సొసైటీలో రెండు కోట్ల 26 లక్షల రూపాయల ఆరోపణల పై విచారణ ప్రారంభించడం జరిగిందని అధికారి పేర్కొన్నారు.ఈ విచారణలో భాగంగా మాజీ సొసైటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి,మాజీ సీఈవో గోపాల్ రెడ్డిలతో పాటు సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ పంపు నిర్వాహకులను వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. విచారణలో ఇచ్చిన వివరాలతో నివేదికను పై అధికారుల కు పంపించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కవలల దినోత్సవం..



**నిజాంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** సృష్టిలో మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారని పెద్దలు చెబుతుంటారు.ఆ ఏడుగురు ఎవరు ఎక్కడ ఉంటారో ఎవరికి తెలియదు కానీ అందులో ఒకే రూపం కలిగిన ఇద్దరు పిల్లలు ఒక ఇంట్లో ఉంటే అబ్బో అది గొప్ప అనుభూతే.. అంతర్జాతీయ కవలల దినోత్సవం సందర్భం గా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రామ లక్ష్మణులు ఇద్దరు కవలలు కావడం విశేషం ప్రాణాలు వేరైనా పోలికలు ఒకటే అన్న విధంగా కవలలు ఆకట్టుకుంటున్నారు.

## మృతుని దహన సంస్కారాలకై ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన చింతాకుల రాజు(40)శనివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి,మృతుని దహన సంస్కారాలకు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన సన్నితుల చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడుచల్మేటి నాగరాజు,తాడెంమల్లేశం,మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,లచ్చపేటరాములు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం





**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి 23(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గ పరిధి లోని చిల్కానగర్ న్యూ రామ్ నగర్ ప్రాంతానికి సంబంధించిన ఆరాధ్య అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓసి ద్వారా రూ.1,50 లక్ష యాభై వేలు మంజూరు చేయించి,శనివారం ఎల్ ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన వారందరికీ ముఖ్యమంత్రి నాయకత్వంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెల్కల మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,విజయ్ భాస్కర్ గంగ పుత్ర,రాఘవేందర్ గుప్తా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్లపోచమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్,బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** రామ్ రెడ్డినగర్ లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మల గన్న అమ్మ నల్ల పోచమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,బండారు శ్రీవాణి వెంకట్రావులను నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు,స్థానికులు, ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్ చైన్ టెక్నాలజీ పై వర్క్ షాప్





**ఉప్పల్,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా "బ్లాక్ చెయిన్ టెక్నాలజీ,వెబ్ 3.0" అనే అంశంపై కార్యశాల నిర్వహించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా,కామర్స్ సహా ఆచార్యులు డా.సత్యనారాయణ,కమప్యూటర్ సైన్స్ సహాయాచార్యులు డా.ఎస్.యమున కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంకి బ్లాక్ చెయిన్ కన్సల్టెంట్ మధుబాబు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మొదటి సెషన్ లో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ పనితీరుని వివరించి,లక్షణాలు, ప్రయోజనాలు,వివిధ రంగాలలో వాని అనువర్తనాలను వివరంగా తెలిపారు. బ్యాంకింగ్, ఆరోగ్య,సైబర్ సాంకేతిక భద్రత, రిజిస్ట్రేషన్లు, బీమా రంగాలలో విస్తృతమౌతున్న వీటి వినియోగాన్ని వివరించారు.మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్ లో వివిధ దశలుగా అభివృద్ధి చెందిన వెబ్ సాంకేతికతని (వెబ్ 3.0),వివిధ రకాల క్రిప్టోకరెన్సీల లక్షణాలు, ఉపయోగాలు, జాగ్రత్తలు వంటి అంశాలను కూలంకషంగా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్,అధ్యాపకులు డా.వి.చంద్రకళ, డా.జి.తిరుపతయ్య, పాండురంగం, డా.ఎన్ రాజశ్రీ, జె.విశ్వనాథ్ కుమార్, పి.విజయ్ కుమార్, డా.ఆర్.చంద్రసాగర్, పి.వెంకటేశ్వర్లు, మమత, తదితరులు హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా జోరుగా ప్రచారం చేస్తున్న బిజెపి నేతలు..



**శివంపేట,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా,నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్. బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి.అంజి రెడ్డి, మల్క కొమరయ్య,లకు మద్దతుగా శివంపేట మండలంలోని చెన్నాపూర్,పెద్ద గోట్టిముక్ల గ్రామాలలో ప్రచారం చేస్తూ బిజెపి చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు,జిల్లా యస్.సి సెల్ అధ్యక్షుడు బిక్షపతి,సీనియర్ నాయకులు నారాయణగారి వినోద్ కుమార్, శివ్వంపేట బిజెవైయం అధ్యక్షులు బల్కంపేట భాస్కర్,శేఖర్, బాల మల్లేశ,మాదురబోయిన మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**ఉప్పల్,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** ఉప్పల్ మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.నాచారం డివిజన్ కు 18 చెక్కులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి పంపిణీ చేయడం జరిగింది.

## నేడు గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు సమయానికి హాజరవ్వాలి

**సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి**



**రామాయంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు ప్రవేశ పరీక్షకు ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందనీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు.5 వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తిరిగి మధ్యాహ్నం 1 గంట సమయానికి ముగుస్తుందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు ఉదయం 10.30 గంటలలోపు హాజరుపరచాలన్నారు.పరీక్షలు రాసే విద్యార్థులు తమ హాల్ టికెట్,ఆధార్ కార్డులను వెంట తీసుకొని తప్పకుండా రావాలన్నారు.విద్యార్థులు సమయానికి రానిచో వారిని పరీక్షకు అనుమతించరని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల రామాయంపేట ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు.

## బిజెపి పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి..

**బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న నాయకులు**



**నిజాంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ మెదక్,కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్న మైల్ కు మద్దతుగా నిజాంపేట మండల కేంద్రంలో శనివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జ్ గడ్డం శ్రీనివాస్ హాజరై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టీచర్స్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీఎన్నికలో భాగంగా ప్రచార కార్యక్రమం చేపట్టామన్నారు.రెండు ఎమ్మెల్సీలో కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు 1వ నెంబర్ ప్రాధాన్యతకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే ప్రశ్నించే గొంతుక భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు సిద్ధరామిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి,స్వామిగౌడ్,సందీప్, చంద్రశేఖర్,గరుగుల సుధాకర్,బాబు,గజం రాజు, కుమార్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను కార్పొరేటర్లతో కలిసి పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి








**చెక్కులతోపాటు లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే**

**ఉప్పల్,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి,షాధి ముభారాక్ చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని, ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,ఉప్పల్ మండల కార్యాలయం సిబ్బంది,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణానికి బిజెపి ఎమ్మెల్సీలను గెలిపించండి..





**జడ్పీటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యల ఏమాజి**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** బలమైన దేశ నిర్మాణానికి నరేంద్రమోడీ నాయకత్వాన్ని సుస్థిరం చేయడానికి రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఓటర్లకు పిలుపునిచ్చారు. దేశహితం కోసం గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. యావత్ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి గెలుస్తుందని,ఇటీవలి ఢిల్లీలో కూడా గెలుపొంది అధికారం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీని గెలిపిస్తేనే నిరుద్యోగుల,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని,శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి అవకాశం ఉంటుంది అని కొయ్యల ఏమాజి అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి,మల్క కొమరయ్య లను శాసన మండలికి పంపాలని కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగజ్ నగర్ పట్టణంలో బాలాజీనగర్,నౌగాం బస్తీ, విద్యానగర్ కాలనీల్లో ఓటర్ల వద్దకు వెల్లి ప్రచారం చేశారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలవడం జరిగింది. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ వీరభద్ర చారి,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, రమేష్, ప్రణయ్, శరణ్య, దెబ్బట్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఈ సేవ ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలి






## చిల్కానగర్ డివిజన్ లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

**ఉప్పల్,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ తార్నాక క్యాంపస్ విద్యార్థులతో ప్రొఫెసర్ రాజు నాయక్,రాజ్ కుమార్,ల ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదర్శనగర్ లోని పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది,క్యాంపస్ విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్,ఏఎమ్ హెచ్ఓ రంజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునే సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని, ఇంటికి వచ్చే చెత్త సేకరణ రిక్షాకి ఇంటిలోని చెత్తని అందజేయాలని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్త వేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ హరిబండి లక్ష్మి ,ప్రొఫెసర్ రాజు నాయక్, రాజ్ కుమార్,వారి విద్యార్థులను వారు చేసే సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం ప్రొఫెసర్ రాజునాయక్ మాట్లాడుతూ. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్,జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి మా యూనివర్సిటీ విద్యార్థులు ఇటువంటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని చేసే అవకాశాన్ని కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. చిల్కానగర్ డివిజన్ పేద ప్రజల నివసించే ప్రాంతమని,కార్పొరేటర్ తెలిపిన వెంటనే ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని,ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు మా వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, విబీ నరసింహ, బొల్లం లక్ష్మణ్,శ్యామ్,సంతోష్, శానిటేషన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు సిబ్బంది,బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు..







**గండిపేట్,ఫిబ్రవరి 22** గండిపేట మండల పరిధిలో పోలీసులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగాలా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా టిఫిన్ సెంటర్లు,బొమ్మల వ్యాపారులు ఇతర ఆక్రమణలను తొలగించాలని రోడ్డు పక్కన వ్యాపారులకు ఆక్రమణ దారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. జేబీఐటి కళాశాల నుంచి హిమాయత్ నగర్ వై జంక్షన్ వరకు రెండు కిలోమీటర్ల వరకు ఈ డ్రైవ్ కొనసాగినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదాల నివారణకి ఈ చర్యలు తీసుకుంటున్నామని ఈ మేరకు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.

## నేడు కాటేదాన్,గగన్ పహాడ్,లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22** గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు సర్వీసింగ్ గల్లి ప్రాంతం,రవి ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు రవి ఫుడ్ పారిశ్రామిక ప్రాంతం,రామ్ చరణ్ ఆయిల్ మిల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు పుస్తి ఫుడ్స్,చింటూ ఫుడ్,సాగర్ గుట్కా,చావుల ఫుడ్,భగవతి దాల్మిల్, ఏఎంసీ ప్లాస్టిక్, కాటేదాన్ పారిశ్రామిక వాడ,సిటిజన్ కాంట్రా విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సిటిజెన్ కాంట,వికాస్ ఫుడ్, డుకిస్,విఎంఎల్ ఫర్నిచర్,వివిఎల్ ఫర్నిచర్, చాటాయే కంపెనీ,కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం, గంగోత్రి విద్యుత్ ఫీడర్ పరిధిలోని గణేష్ నగర్, పారిశ్రామిక వాడ లేన్,అమ్మ గార్డెన్,పయనీర్ స్కూల్,బాబా టెంట్ హౌస్, షమా టెంట్ హౌస్, దుర్గామాత విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన దుర్గామాత టెంపుల్,కలకత్తా ప్లాస్టిక్ కంపెనీ ప్రాంతం, సాయిబాబానగర్ ప్రాంతం,కాటేదాన్ ఫీడర్-2 పరిధిలోని విశ్వకర్మ ఇంజనీరింగ్,బెటర్ కంపెనీ, నేతాజీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని సాయిబాబా నగర్ విలేజ్,బాబా కంటైనర్,పవర్ మాక్స్,నేతాజీ నగర్ బస్తి శ్రీరామ్నగర్ ఫీడర్ పరిధిలోనీ శ్రీరామ్ నగర్ బస్తి,పురాణ మజీద్ ప్రాంతం,హెచ్ఎంటి కంపెనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. గగన్ పహాడ్,కాటేదాన్ ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## మణికొండ మున్సిపాలిటీలో ఏవిఓపిప సమావేశం

**పాల్గొన్న మలిపెద్ది శంకర్**





**మణికొండ,ఫిబ్రవరి 22** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఏవివోపిఏ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి ఆధ్వర్యంలో మహిళా సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లీపెద్ది శంకర్,మహిళా అధ్యక్షురాలు శిల్ప,ప్రధాన కార్యదర్శి కాట్ట రవి కుమార్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ..హిందూ ధర్మం మనకు ఎంతో నేర్పుతుందని అన్నారు. అలాంటి హిందూధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మహిళలు హిందూ ధర్మ సంరక్షణకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. సమాజంలో జరుగుతున్న కొన్ని చెడు సంఘటనలకు మూల కారణమైన జీవన విధానాన్ని మార్చుకోవాలన్నారు. అదేవిధంగా సలహాలు సూచనలు ఇచ్చారు. రాబోయే రోజుల్లో వాసవి అమ్మవారి గుడి నిర్మాణంలో మహిళలు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు.

# బెల్లంపల్లి ప్రజల దశాబ్దాల కళ నెరవేరిన వేళ..





**బుగ్గ దేవాలయానికి తారు రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రం మండల పరిధిలోని కన్నాల గ్రామపంచాయతీలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర దేవాలయం వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. ఈ దేవాలయానికి వెళ్లే అటవీ మార్గంలో తారు రోడ్డు లేక మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జరిగే జాతరకు వెళ్లే సమయంలో అదేవిధంగా ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా బెల్లంపల్లి నియోజకవర్గంలో గత 40 ఏళ్ల క్రిందటి నుండి పాలకులు చేయలేని విధంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ,తన కృషితో పట్టు వదలని విక్రమార్కుడిలా శ్రీబుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయానికి అటవీశాఖ నుండి అనుమతులు ఇప్పించి,నిధులు మంజూరు చేయించి బెల్లంపల్లి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమ్మైన శ్రీబుగ్గ రాజ రాజేశ్వరి స్వామ దేవాలయానికి రోడ్డు వేయించి చరిత్రలో చిరకాలం గుర్తుండి పోయే విదంగా కృషి చేసారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆ శివపార్వతుల ఆశీర్వాదంతో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి రావాలని, ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,బండి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



**చేగుంట,ఫిబ్రవరి22(సూర్య రేఖ):** లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో శనివారం లయన్ బాబూలాల్ సేట్ సహకారంతో జంగారాయి గ్రామంలో నవ వధువు కుటుంబానికి బందెల దుర్గయ్య పుష్ప కూతురికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుర్కా నాగరాజు,కార్యదర్శి రజనకు రామచంద్రం,కోశాధికారి, న్యాలపల్లి సతీష్,దాత లయన్ బాబూలాల్ సెట్,మాజీ సర్పంచ్ వడ్ల శోభ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాల్గొన్న బందెల నరసింహులు,బందెల వెంకటేష్,కర్రల ప్రభాకర్ కుమార్, బందెల సుధాకర్,బన్నీ,భాను ప్రసాద్ కుమార్,వెంకటయ్య,బుదయ్య, కిషన్, మానయ్య తదితరులు పాల్గొన్నారు.

## బట్వాన్ పల్లి గ్రామములోని ఇడిగిరాళ్ల భీమయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం

**వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి22(సూర్య రేఖ)**బెల్లంపల్లి బటన్ పల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయింది. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే వారిని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా,ఆదుకుంటామని ఎమ్మెల్యే గడ్డం వినోద్ చెప్పడం జరిగింది. రాబోయే ఇందిరమ్మ ఇండ్లలో మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కన్వీనర్ నాతరీ స్వామి,కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి మండల అధ్యక్షులు,సింగతి సత్యనారాయణ,మునిమంద రమేష్,గోమాస ప్రభాకర్,కమ్మరి బీమయ్య బడిగేలా రఘు,మాజీ సర్పంచ్ దుర్గం వెంకటస్వామి,మాజీ ఉపసర్పంచ్ చింతం వెంకటస్వామి,పెర్కా పల్లి మాజీ ఉప సర్పంచ్ బోలిశెట్టి సుధాకర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళ లేక యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య..



**నిజాంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఈ మేరకు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన చెర్ల ప్రదీప్(32) డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తుండేవాడు గత మూడు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వారి సోకడంతో చికిత్స నిమిత్తమై తెలిసిన వారి దగ్గర అప్పులు చేసినాడని అప్పులు తీర్చుటకు మార్గం లేక మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతిని భార్య చేర్ల ఏసుమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

## ఫుట్ బాల్ క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను బహుకరించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** కాప్రా డివిజన్ లోని వల్వల్ నగర్ ఫుట్ బాల్ గ్రౌండ్ లో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫుట్ బాల్ చాంపియన్ షిప్ మెరిట్ సర్టిఫికెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు సీనియర్స్ మేన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్ షిప్ విజెతలకు,రంగారెడ్డి డిస్ట్రిక్ట్ సీనియర్స్ వుమెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్ షిప్ విజెతలకు,10వ సబ్ జూనియర్ గర్ల్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్ షిప్ విజెతల కు బహుమతులు,ప్రశంసా పత్రాలను బహూకరించారు. ఈ సందర్బంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడు తూ... కందిగూడా వల్వల్ నగర్-నిర్మల్ నగర్ యాప్రాల్ ప్రాంతాలలో అంతర్జాతీయ ప్రసిద్ధి క్రీడా ఫుట్‌బాల్ క్రీడకు ప్రాధాన్యత ఉన్నదని,ఈ ప్రాంతాల నుండి జాతీయ,అంత ర్జాతీయ క్రీడాకారులు మన దేశం తరపున ఫుట్ బాల్ క్రీడలో పాల్గొన్నారని తెలిపారు. యువతకు శారీరక, మానసిక దృఢత్వానికి ఫుట్ బల్ క్రీడ దోహదపడుతుంద ని,మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఫుట్ బాల్ క్రీడాకారులని,వారు గతంలో ఒక సందర్భంలో ఇదే క్రీడామైదానంలో పాల్గొని క్రీడాకారుల తో సరదాగా ఫుట్ బాల్ గేమ్ ఆడారని గుర్తుచేశారు. ఫుట్ బాల్ క్రీడా కారులకు క్రీడా మైదానాల అభివృద్ధి, సౌక ర్యాలు, క్రీడాకా రులకు ప్రోత్సాహకాలకు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్ మెన్ డిపార్ట్మెంట్ రంగారెడ్డి జిల్లా చైర్మన్, మాజీ కౌన్సిలర్ శ్రీ పీ రాజేంద్రన్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,మాజీ అంతర్జాతీ య ఫుట్ బాల్ క్రీడాకారులు విక్టర్ అమల్ రాజ్,షబ్బీర్ అలీ,ప్రతాప్ శీలన్,అలీం ఖాన్, పాల్గుణ - తెలంగాణ ఫుట్ బాల్ సెక్రటరీ,శ్యామ్ కుమార్, ఏ.ఆనంద్ కుమార్, విన్సన్ట్ పాల్ - కోచ్ బి లైసెన్స్ , స్టాలిన్( హెడ్ ఆఫ్ ), డా.పీ రాము(సెక్రటరీ ఫర్ తౌ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా), వీ.శివకుమార్(కోచ్ వల్లువల్ నగర్), ఇమ్మా న్యుయేల్ (కోచ్ వల్లువల్ నగర్) గార్లు,రాజన్,నాగ శేషు, విట్టల్ నాయక్,మల్ల రెడ్డి, నాగారాజ్, శ్రీహరి, బాలయ్య, మనోజ్,రాంచందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య ఆందోళన..





**మైలార్ దేవ్ పల్లి లక్ష్మీగూడలో భార్య లహరి న్యాయపోరాటం..**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22** ఓ మహిళ తన భర్త ఇంటి ఎదుట న్యాయపోరాటానికి దిగింది. మైలర్ దేవుపల్లి లక్ష్మిగూడలో భర్త ఇంటి ముందు బైటాయించింది. కుటుంబసభ్యులతో కలిసి ఆందోళన చేపట్టింది. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మిగూడలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. హైదరాబాద్ జియగూడకు చెందిన కె.శివ కుమార్ గత నాలుగు సంవత్సరాల క్రితం కుటుంబ సమేతంగా లక్ష్మీగూడ బస్తీలో సొంత ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారు. శివకుమార్ కు నాలుగేండ్ల క్రితం మేడిపల్లి ప్రాంతానికి చెందిన లహరితో వివాహం జరిగింది. దంపతులు ఇద్దరు కొంతకాలం అన్యోన్యంగా ఉన్నప్పటికీ..ఆ తర్వాత గొడవలు ప్రారంభమయ్యాయి. భర్తకు అత్త పద్మ తోడు కావడంతో వేదింపులు అధికమయ్యాయి. తరచూ తాగివచ్చి ఆమెను కొట్టేవాడు. దీనిని తట్టుకోలేని లహరి ఆరు నెలల క్రితం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే అప్పటినుంచి వేధింపులు మరింత ఎక్కువయ్యాయి. ఆమెను ఇంట్లోకి రానివ్వకుండా గెంటేశారు. ఇదిలా ఉంటే.. భర్తపై లహరి మరసారి మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు శనివారం ఉదయం ఫిర్యాదు చేసింది. కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మీగూడలోని శివ కుమార్ ఇంటి ముందు భైఠాయించారు. తనకు న్యాయం జరిగేంత వరకు ధర్నా కొనసాగిస్తానని లహరి స్పష్టం చేశారు.

## ఒక్క ఆలోచన జీవితాన్నే మార్చేస్తుంది..

**పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్**

**మందమర్రి,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** ఒక్క ఆలోచన జీవితాన్నే మార్చేస్తుందని,కొందరి ఆలోచనలు సాంకేతిక విప్లవానికి నాంది పలికాయని, సరికొత్త ఆలోచనలతో ఎందరో శిఖరాగ్రాన నిలిచారని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్ అన్నారు. శనివారం ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు లార్డ్ బాడెన్ పావెల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్ పాల్గొని లార్డ్ బాడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాల వేసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి,సర్వ మత సమ్మేళనం ప్రార్థన గీతం ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. స్కౌట్ అండ్ గైడ్ వ్యవస్థాపకుడు బెడేన్ పౌల్ పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 22 న ఆలోచన దినోత్సవాన్ని జరుపుకుంటారని, సాహసమే ఊపిరిగా సేవే పరమావధిగా మనందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దాం అనే సందేశాన్నీ అందించారనీ ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందడం ద్వారా దేశభక్తి క్రమశిక్షణను పెంపొందించుకోవచ్చని ప్రతి ఒక్కరు విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో భాగస్వామ్యం కావాలని అన్నారు. చిన్నారులలో అపార శక్తి ఉందని గ్రహించి చిన్నప్పటి నుండే వారిలో దేశభక్తి,సేవా భావం పెంపొందించ గలిగితే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన విశ్వసించారని అన్నారు. దీనిలో భాగంగానే స్కౌట్ అండ్ గైడ్స్ ని వారు స్థాపించి విద్యార్థులను దేశభక్తి గల పౌరులుగా తీర్చి దిద్దారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.పురుషోత్తం,స్కౌట్ మాస్టర్లు శక్తి కుమార్,గైడ్స్ మాస్టర్ కల్పలత, పాఠశాల ఉపాధ్యాయులు జె.ప్రసాద్,స్కౌట్స్ అండ్ గైడ్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చికెన్ తినడంపై వచ్చిన అపోహాలు నమ్మండి






**మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్**

**రామాయంపేట,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** చికెన్ తినడం వల్ల బర్డ్ ఫ్లూ ఇతర వ్యాధులు వస్తున్నాయని అపోహాలు నమ్మవద్దని మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అన్నారు. శనివారం రామాయంపేట మీ దగ్గర చౌరస్తాలో కొందరు వ్యక్తులు కలిసి చికెన్ మేల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ...చికెన్ తినడం వల్ల ఎలాంటి వ్యాధులు రావాలని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 70 డిగ్రీలు ఉడికితే ఎలాంటి వ్యాధులు సంక్రమించవని ఈ విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అపోహాలు విస్తృత కావడం వల్ల చికెన్, కోడిగుడ్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.

## ఘనంగా కవలల దినోత్సవం



**చేగుంట,ఫిబ్రవరి22(సూర్య రేఖ)** చేగుంట మండల కేంద్రంలో ప్రముఖ సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి ఆధ్వర్యంలో కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ కవలలైన చల్లా రామకృష్ణ,లక్ష్మణులను సన్మానించారు. ఈ సందర్భంగా చల్లా రామలక్ష్మణులు మాట్లాడుతూ..కవలల దినోత్సవం నిర్వహించినందుకు అయిత పరంజ్యోతికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇద్దరం కవలలైనందుకు సంతోషంగా ఉందని,చేగుంట మండలంలో పుట్టి ఇదే మండలంలో ఇద్దరం ఉపాధ్యాయులుగా పని చేయడం,ఇద్దరం ఉపాధ్యాయులకు సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతితో పాటు మనోహరరావు,కట్ట శ్రీను,వంజరి శ్రీను,జర్నల్ సింగ్,స్వాతి నాగరాజు,రఘురాములు,ప్రశాంత్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షా సమావేశం




**మందమర్రి,ఫిబ్రవరి22(సూర్య రేఖ)** మందమర్రిలోని శాంతిఖని భూగర్భ బొగ్గు గని (పునర్ధ్నవీ కరణ) ప్రాజెక్టుకు సంబంధించి పురాతన శాంతిఖని కార్యాలయ సమీపంలో వచ్చే నెల 6 వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ గురించి ఏరియా జిఎం జి.దేవేందర్ అధ్యక్షతన సింగరేణి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో జిఎం మాట్లాడుతూ..అధికారులకు పలు సూచనలు,సలహాలను అందించి,చేపట్టాల్సిన పనుల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్,ఏరియా రక్షణ అధికారి రవీందర్,ఏరియా ఇంజనీర్ వెంకటరమణ,శాంతిఖని ఏజెంట్ ఖాదీర్,డీజీఎం ఐఈడి రాజన్న,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి వెంకటరెడ్డి,అటవీ అధికారి రమణారెడ్డి,ఎస్టేట్ అధికారిని స్వప్న,ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ,సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో తెర పైకిమరో వివాదం..

**తహసిల్దార్ ఆదేశాల సైతం ధిక్కరణ..**
**సివిల్ మ్యాటర్ అని దాటవేస్తున్న పోలీసులు..**
**ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకొని రైతు భూ సమస్య..**
**కార్యాలయల చుట్టే ప్రదక్షిణలు..అయినా పరిష్కారం కానీ సమస్య..**
**రైతు భూమి మధ్యలో నుండి రోడ్డు వేసిన వైనం..**
**బాధిత రైతు పేరిట అన్ని పత్రాలు ఉన్న ఓ వ్యక్తి దౌర్జన్యం..**





**రామాయంపేట,ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణానికి చెందిన దోమకొండ వెంకటేష్ పట్టణ శివారులోని సర్వే నెంబర్ 1119 లో కొనుగోలు చేసిన భూమిలో నిర్మాణం చేపడతామని భూమి పూజ చేసి నిర్మాణం కోసం విద్యుత్ సరఫరా కోసం సంబంధిత శాఖ అధికారులతో కూడా అనుమతి తీసుకోవడం జరిగింది.ఈ క్రమంలో ఓ వ్యక్తి సదరు భూమి ఆ వ్యక్తిది కాదని దర్జాగా ఆ భూమి మధ్యలో నుండి మట్టి రోడ్డును వేయడం జరిగింది.ఈ విషయంలో బాధిత వ్యక్తి తాహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా స్థానిక ఆర్ఐ,సర్వేయర్ పంచనామ నిర్వహించి ఇట్టి భూమి పట్టా భూమి అని వెంకటేష్ కే చెందినదని ధ్రువీకరణ పత్రాన్ని తహసిల్దార్ ఆ వ్యక్తికి అందజేయడం జరిగింది.దీంతో బాధిత వ్యక్తి అట్టి రోడ్డును తొలగించడానికి వెళ్తే ఆ వ్యక్తి బాధిత వ్యక్తిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది.ఇట్టి విషయంలో భయాందోళనకు గురైన బాధిత వ్యక్తి స్థానిక ఎస్సై నుండి మొదలుకొని జిల్లా ఎస్పీకి సైతం గత 15 నెలలుగా ఫిర్యాదులు చేయడం జరుగుతుంది.ఈ విషయంలో పోలీసులు ఇది సివిల్ మ్యాటర్ అని దాటవేయడం జరిగింది.ఈ విషయంలో బాధిత వ్యక్తి తాహసిల్దార్ ను ఆశ్రయించగా తాహసిల్దారు సైతం స్థానిక ఎస్సైకి బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా లెటర్ ఇవ్వడం జరిగింది.ప్రస్తుత తరుణంలో పొలం గెట్లు వద్ద తట్టెడు మొరం అటు ఇటు జరిగిన అట్టి విషయంలో హత్యలు, ఆత్మహత్యలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా రామయంపేట మండలంలో జరిగిన సంఘటనలు ఇప్పటికే ప్రజలు మర్చిపోలేకపోతున్నారు. ఇలాంటి ఘటనలు చూసిన అధికారులు కూడా ఈ విషయంలో స్పందించకపోవడం చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇదంతా రాజకీయ అండదండలతోనే బాధిత వ్యక్తిని వేధిస్తున్నారని బహిరంగంగా చర్చ సైతం జరుగుతుంది.ఎలాంటి పత్రాలు లేకుండా దౌర్జన్యంగా ఇలా వేధించడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ఇలా సదరు వ్యక్తే కాకుండా ఎంత మంది బాధితులు ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదంతా కేవలం రాజకీయ పలుకుబడితోనే జరుగుతుందని అనుమానాలకు తావిస్తోంది.ఈ విషయమై రామయంపేట తహసిల్దార్ రజని కుమారినీ వివరణ అడుగగా రెవెన్యూ మ్యాప్ ప్రకారం అందులోనుండి ఎలాంటి దారి లేదని అది పట్టా భూమి రికార్డు పరంగా వెంకటేష్ కు చెందిందని తెలిపారు.రెవెన్యూ మ్యాప్ ప్రకారం 1119 సర్వే నెంబర్లు వెంకటేష్ భూమిలో నుండి ఎలాంటి దారి లేదన్నారు.

# 317 జి ఓ బాధితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీష్**




**మంచిర్యాల,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** 317 జిఓ బాధితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీష్ కోరారు.శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సర్వసభ సమావేశానికి టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు,అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మారం జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మారం జగదీష్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల సాధన కోసం టీఎన్జీవో ముందు ఉంటుందని అన్నారు.సిపిఎస్ వ్యవస్థను రద్దుచేసి పాత పెన్షన్ వ్యవస్థను ఒపిఎస్ అమలు చేయాలని, 317 జి ఓ బాధితుల సమస్యలు పరిష్కరించాలని, పిఆర్ సి అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న డిఏ లను వెంటనే ఇవ్వాలని, ఉద్యోగుల ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, సభ్యులు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి చర్చలు జరిపి సమస్యలను తొందరలోనే పరిష్కారం చెపుతామని తెలిపారు. ఉద్యోగులు నిత్యం ప్రభుత్వం వైపే ఉంటారని, ప్రభుత్వం కూడా ఉద్యోగుల సంక్షేమం చూడాలని అన్నారు.రాబోయే గ్రాడ్యుయేట్స్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నిర్వహించేది కూడా ఉద్యోగులు అని అన్నారు.ప్రభుత్వ హాస్టల్ ఉద్యోగుల విషయంలోను ప్రభుత్వం సానుకూలంగా ఉండాలని కోరడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో టిఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అద్యక్షులు శ్రీపతి బాపురావు,కోశాధికారి ఏ.సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియారాణి,శ్రీనివాస్,రామ్ కుమార్, అంజయ్య, నరేందర్, సంయుక్త కార్యదర్శిలు సునీత, పద్మలత ప్రభు,వెంకటకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యూసఫ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్,మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్,కుమార్, సంజీవ్, ప్రణవానంద్, తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యల పరిష్కారం






**బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల**




**మణికొండ,ఫిబ్రవరి 22** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు.శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య,బొడ్డు శ్రీధర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు.అందులో భాగంగా బిఎం శ్రేయాస్ అపార్ట్మెంట్,మణికొండ స్టిల్స్ ప్రాంతం,రత్నదీప్ సూపర్ మార్కెట్,గ్రీన్ లివింగ్ పరిసర ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.మంచినీటి సరఫరా సరిగా రావడం లేదని,వీధి కుక్కల బెడదతో పిల్లలు,పెద్దలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు.పైప్లైన్ రోడ్డు నుంచి కాలనీలోకి వెళ్లే దారి మలుపులో చెత్తాచెదారం వేయడంతో కుప్ప తొట్టిగా మారి దుర్గంధాన్ని వెదజల్లుతుందని అన్నారు.విద్యార్థులను తీసుకెళ్లే బస్సుల వల్ల తీవ్ర అసౌకర్యానికి విద్యార్థులు గురవుతున్నారని,స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పార్టీ నాయకులతో కలిసి అధికారులను కోరారు.అనంతరం సీతారాం దూళిపాల మాట్లాడుతూ...స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఏ సమస్య ఎదురైనా ప్రజాభిప్రాయ సేకరణలో తెలియజేయాలని,పార్టీ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేంద్ర ప్రసాద్, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్,సుమ నలిని, శ్రీనివాస్ చారి,బి.ఎం శ్రేయస్ హోమ్స్ అధ్యక్షుడువంశీ, నాగేశ్వరరావు,సురేష్,స్వామి మహేష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నెన్నెల పోలింగ్ బూత్ పరిశీలించిన రూరల్ సీఐ అబ్జలోదీన్




**బెల్లంపల్లి,ఫిబ్రవరి22(సూర్య రేఖ)** బెల్లంపల్లి నెన్నెల ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ కేంద్రాన్ని సీఐ అబ్జలోద్దీన్ పరిశీలించారు.అనంతరం నెన్నల హై హైస్కూల్లో మధ్యాహ్నం పెట్టే భోజనం గురించి పిల్లలు సిబ్బందితో మాట్లాడి తెలుసుకొన్నారు.అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ఎగ్జామ్ లో ఎలాంటి టెన్షన్ పడకుండా మంచిగా ఎగ్జామ్ రాయాలని,వారితో మాట్లాడి భరోసా కనిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్సై ప్రసాద్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా దుంబాల ఝాన్సీ ఉమారెడ్డి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22** రాజేంద్రనగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దుంభాల ఝాన్సీ ఉమారెడ్డి నియామకమయ్యారు.ఈ మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతిగౌడ్ ఝాన్సీ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతి గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలాంటిందని, మహిళల సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దశలవారీగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్ లో మహిళలను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఝాన్సీ రెడ్డి వెల్లడించారు.తనపై నమ్మకంతో కీలకమైన రాజేంద్రనగర్ మహిళా కాంగ్రెస్ బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,లకు ధన్యవాదాలు తెలిపారు.

## బీసీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్**
**బీసీలకు క్షమాపణ చెప్పాలి**
**బీసీ సంక్షేమ సంఘం**



**మందమర్రి,ఫిబ్రవరి22(సూర్య రేఖ)** బిసిల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ,చులకన చేస్తూ అవమాన పరిచే విధంగా మాట్లాడిన మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,బీసీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని,కులాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని పట్టణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శనివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ..బీసిలలో ఐక్యత లేదనీ, వారికి ఎప్పటికీ రాజ్యాధికారం దక్కదని,రాజకీయం అంటే వారికి తెలియదని బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా మాట్లాడిన మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో చెప్పినప్పటికీ మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ నుండి స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖబర్దార్ పైడిమల్ల నర్సింగ్ బీసీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఇప్పటికీ కూడ బహిరంగ క్షమాపణ చెప్పని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని,వాటికి పూర్తి బాధ్యత పైడిమల్ల నర్సింగ్ వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.బీసీల ఐక్యతను కాంగ్రెస్ పార్టీ గుర్తించి బీసీ నాయకుడికి రాష్ట్ర అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని,అలాగే కేంద్రంలో ఉన్నటువంటి భాజపా ప్రభుత్వం బీసీ నాయకుడికి కేంద్ర మంత్రి పదవికి చోటు కల్పించిందని గుర్తు చేశారు.ఈ రోజు కుల ఘనన జరిగిందంటే దానికి బీసీలు కారణమని గ్రహించాలని అన్నారు.బహుజన కులాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అందరం కలిసి రాజ్యాధికారం కోసం పోరాడుతున్న తరుణంలో బీసీలను కించపరుస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల బహుజన కులాలు మీ వైఖరిని ఖండిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా బీసీ కులాల అందరికీ బే షరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్,గౌరవ అధ్యక్షుడు పోల్ శ్రీనివాస్,పట్టణ యువజన అధ్యక్షుడు మూడారపు శేఖర్,రామస్వామి, బేర వేణుగోపాల్ రావు,దేవరపల్లి ప్రభాకర్,పోల్ సంపత్,మునిసెట్టి సత్యనారాయణ,మాడగోని శంకర్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాత్మక మహోత్సవాలు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22**ఉప్పరపల్లిలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.మూడు రోజుల నుంచి హోమాలు యజ్ఞాలు జరుగుతున్నాయి.శనివారం చివరి రోజు విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

# బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి.

**బండి సంజయ్.**

**కామారెడ్డి,ఫిబ్రవరి22(సూర్య రేఖ)** విద్యార్థులు, మేధావులు, పట్టభద్రులు,టీచర్లు అందరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కామారెడ్డిలో పర్యటించారు. అనంతరం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో మహిళలు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు సబ్బండ వర్గాలేవి సంతోషంగా లేరని బండి సంజయ్ అన్నారు.ప్రజా సమస్యలపై పోరాడాలంటే భారతీయ జనతా పార్టీ మూడు ఎమ్మెల్సీ సీట్లలో గెలవాలని బండి సంజయ్ అన్నారు.విద్యా వ్యవస్థ మెరుగుపడాలని ఆశించే ఉపాధ్యాయులు మండలికి గెలిపించాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరు సహకరించాలని బండి సంజయ్ కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని విమర్శించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అడ్రస్ గల్లంతయిందని కనీసం అభ్యర్థిని పెట్టే సాహసం చేయలేకపోయిందని విమర్శించారు. ఇక కాంగ్రెస్ అరువు తెచ్చుకున్న వ్యక్తిని బరిలోకి దింపిందని విమర్శించారు.కాంగ్రెస్కు అడ్డుకట్ట వేయకపోతే తెలంగాణ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.గతంలో కేసీఆర్ ఉద్యోగులకు దగా చేస్తే రేవంత్ రెడ్డి అంతకు ఎక్కువ దగా చేస్తున్నారని పట్టబద్రులు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను అడ్డుకోవాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఉద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతను గత కేసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గాలికి వదిలేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దక్కడం లేదని అది మోడీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి తేడా అని బండి సంజయ్ అన్నారు.అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే పథకం కింద రూ.50 వేల కోట్ల దోపిడీకి తెరలేపిందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.ఎల్ఆర్ఎస్ తో డబ్బులు దండుకోవాలని ప్రభుత్వం చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి కింద యువతకు నెలకు రూ.4 వేలు ఇస్తామని చెప్పారని ఈ 14 నెలలకు ఒక్కో నిరుద్యోగికి ప్రభుత్వం 56000 బాకీ ఉందని చెప్పారు.317 జీవోను సవరించి ఉద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి కమిటీతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.బిసి జాబితాలో ముస్లింలను ఎలా కలుపుతారని ప్రశ్నించారు.ఈ ఆత్మీయ సమావేశంలో కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న,రాజులు భారతీయ జనతా పార్టీ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్,మోటోరి శ్రీకాంత్ గుప్తా,ఆకుల భరత్ కుమార్,జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బిబి పాటిల్ ఎల్లారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నేరెళ్ల ఆంజనేయులు,శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి,భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షురాలు అరుణతారతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం ప్రాపర్టీ ట్యాక్స్ స్పెషల్ ప్రోగ్రాం




## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పనులను సకాలంలో చెల్లించాలి..
## అభివృద్ధికి ప్రజలు సహకరించాలి..
## సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను పరిష్కారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ అన్నారు.ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఆస్తి పన్ను పరిష్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్తిపారులు పరిష్కారం కార్యక్రమం పన్ను తగ్గింపుపై రివిజన్ పిటిషన్ లు స్వీకరించినట్లు తెలిపారు.ఇందులో రెండు సరైనవిగా గుర్తించినట్లు తెలిపారు.మరో మూడు పిటిషన్లు ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం పంపామన్నారు.అనంతరం పిటిపి సమావేశానికి ముందు క్లియర్ చేయడం జరుగుతుందని వివరించారుసర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను తగ్గింపుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...ఆస్తి పన్ను గురించి ప్రజలు ఆందోళన చెందవద్దని అన్నారు.ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి అభివృద్ధికి ప్రజలు తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రజలకు ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా 'ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం' (పీటీపీ) నిర్వహిస్తున్నామన్నారు. పన్ను సమస్యలు, పునఃసమీక్ష అభ్యర్థనలు (ఆర్పీఎస్) ఆస్తిపన్ను అంచనాల్లో సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా/ ఆర్టీజీఎస్ ద్వారా చెల్లింపుల నమోదు, ఆన్లైన్ బకాయిలు సరిచేయడం, కోర్టు కేసుల పరిష్కారం, ఐజీఆర్ఎస్ సమస్యలు స్వయం మూల్యాంకనం (సెల్ఫ్ అసెస్ మెంట్) తదితరాలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆస్తిఫన్ను సకాలంలో చెల్లిస్తేనే అభివృద్ధిని సైతం త్వరగా చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఎంసీ జయప్రకాష్,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రోజు రోజుకీ కొత్త మోసాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో రోజు రోజుకీ కొత్త మోసాలు బయటపడుతున్నాయి. ఎవరూ అమాయకంగా కనిపిస్తారో వారిని ఇట్టే మోసం చేస్తారు. భాగ్యనగరంలో రకరకాల మోసాలు చూస్తుంటాం. ఆన్ లైన్ లో మోసాలు, ఫ్లిప్ కార్ట్, అమెజాన్ పేరు వాడుకుని చాలా రకాలుగా ప్రజలను మోసం చేస్తుంటారు. తాజాగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న వారిని మై ఫ్రూట్ బాక్స్ పేరుతో మోసం చేసిన ఘటన హైదరాబాద్, బోరబండలో చోటుచేసుకుందిమార్నింగ్ బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ కు వివిధ పండ్లను సప్లై చేస్తామని ఆన్ లైన్ లో ప్రమోషన్ కూడా చేయించారు. ఫ్రూట్ బౌల్ కు రూ.3000, మినీ ఫ్రూట్ బౌల్ కు రూ.1500 వరకు ఛార్జ్ చేస్తున్నారు. డబ్బులచెల్లించిన తర్వాత ఫ్రూట్ డెలివరీ చేయకుండా ముఖం చాటేస్తున్నారు. ఇప్పటికే ఇలా చాలా మంది మోసపోయారు.కాల్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదన్న కస్టమర్స్ లబోదిబోమంటున్నారు. ఆఫీస్ కు వెళ్లి అడిగితే కేసు పెడుతున్నారని కస్టమర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మై ఫ్రూట్ బాక్స్ వల్ల 1600 మందికి పైనే మోసపోయారని తెలుస్తోంది. మై ఫ్రూట్ బాక్స్ నడిపే వారిని కఠినంగా శిక్షించాలని కస్టమర్స్ అధికారులను వేడుకుంటున్నారు.బోరబండ, శ్రీనగర్ కాలనీలో ఓ కస్టమర్ మోసపోయాడు. ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ లల్లో చూసి తాము ఆర్డర్ పెట్టామని వాపోయాడు. ఆర్డర్ పెట్టి వారం రోజులు అవుతుందని.. డబ్బులు చెల్లించే వరకు స్పందించారని.. చెల్లించాక వాళ్లు అందుబాటులో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ స్టాగ్రామ్ చూసి రూ.3000 డబ్బులు పే చేశానని మరో బాధితుడు వాపోయాడు. ఆ తర్వాత డబ్బులే చెల్లించలేదని.. కనీసం అందుబాటులో లేరని బాధిత వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. వారికి వందల సార్లు ఫోన్ చేశామని అయినప్పటికీ స్పందించలేదని వాపోయారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కున్న చిన్నారి మృతి

**హైదరాబాద్ :** రెండున్నర గంటల రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి ఆ బాలుడిని లిఫ్ట్ లో నుండి బయటకు తీశారు. కానీ మృతువు మాత్రం బాలుడిని వెంటాడి దరికి చేరింది. అభం శుభం తెలియని ఆ బాలుడు.. చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచాడు. ఈ ఘటన హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో జరిగింది.హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో ఆరేళ్ల బాలుడు లిఫ్ట్ లో ఇరుక్కున్న విషయం తెలిసిందే. ఆ బాలుడిని అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండున్నర గంటలకు పైగా శ్రమించి, వైద్యశాలకు తరలించారు. అనంతరం వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు నీలోఫర్ వైద్యశాలకు బాలుడిని తరలించి చికిత్స అందించారు.చికిత్స పొందుతున్న బాలుడు శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆక్సిజన్ అందక బాలుడి అవయవాలు దెబ్బతినడంతో ఆరోగ్యం మరింతగా క్షీణించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు మృతి పై స్థానిక కార్పొరేటర్ ఖాసిం మాట్లాడుతూ.. బాలుడు లిఫ్ట్ లో చిక్కుకున్నట్లు సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ అధికారులను స్పాట్ కు పిలిపించామన్నారు. ఆ తర్వాత బాబును అతి కష్టం మీద బయటకు తీయడం జరిగిందన్నారు. అనంతరం వైద్యశాలకు తరలించగా, బాబును కాపాడే ప్రయత్నం చేశారని అయినప్పటికీ మృతి చెందడం, దురదృష్టకరమైన ఘటనగా కార్పొరేటర్ విచారం వ్యక్తం చేశారు. కాగా బాలుడు తన తాతతో కలిసి లిఫ్ట్ లో పైకి వస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాలుడి మృతి పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మీ ఇంట్లో పిల్లలు ఉన్నారా.. అలాగే లిఫ్ట్ సౌకర్యం కూడా ఉందా? అయితే తస్మాత్ జాగ్రత్త అంటున్నారు అధికారులు. లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో చిన్నారుల కదలికలపై పెద్దల దృష్టి ఉండాల్సిన అవసరం ఉంది. చిన్నారులను లిఫ్ట్ లో తీసుకు వెళుతున్న క్రమంలో వారికి లిఫ్ట్ వైపుకు రాకూడదని సూచించాలి. అదే మాటలు అర్థం చేసుకొనే పిల్లలతో లిఫ్ట్ ఉపయోగించే విధానాన్ని వివరించాలి. ఇష్టారీతిన లిఫ్ట్ లో గల బటన్స్ ప్రెస్ చేయరాదని హెచ్చరించాలి. అంతేకాకుండా చిన్నారులు లిఫ్ట్ వైపు వెళ్లిన సమయంలో జరిగే అనర్థాల గురించి వారి మాటల్లోనే వివరించాలి.కొన్ని సార్లు లిఫ్ట్ లో ఉండి బయటకు వచ్చే తీరు తెలియక కూడా చిన్నారులు ఇబ్బంది పడతారు. అందుకు అర్థం చేసుకొనే వయస్సుకు చిన్నారులు వచ్చేంత వరకు వారిని లిఫ్ట్ వైపు పంపించరాదు. మనతో పాటు లిఫ్ట్ లో చిన్నారులు ఉన్నప్పుడు తప్పనిసరిగా ఒక చేతితో వారిని పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనియెడల లిఫ్ట్ లో ఏదైనా లోపం తలెత్తితే చిన్నారికి తీవ్ర గాయాలయ్యే అవకాశాలు ఉంటాయి.చాలా వరకు లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో పదే పదే చిన్నారుల ఆనందం కోసం లిఫ్ట్ లో రాకపోకలు సాగిస్తుంటాం. అలాంటి అలవాటుతో పెద్దల పర్యవేక్షణ లేని సమయంలో చిన్నారులు లిఫ్ట్ లోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఆటో మేటిక్ లిఫ్ట్ సౌకర్యం ఉన్న సమయంలో చిన్నారులు లిఫ్ట్ లో చిక్కుకున్నా అవి ఎక్కడో ఒక చోట ఆగిపోయే పరిస్థితి ఉంటుంది. కానీ ఆటోమేటిక్ లిఫ్ట్ లేని పరిస్థితుల్లో చిన్నారులపై ఓ కన్ను ఉంచాల్సిందే. శాంతినగర్ లో జరిగిన ఘటనలో ఆరేళ్ల బాలుడు మృతి చెందడం విషాదకరం. మున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలని అందరం కోరుకుందాం

## రంజాన్ మాసం సందర్భంగా
## అన్ని సౌకర్యాలు కల్పించాలి
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** వచ్చే నెల 2 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని



మసీదులు ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ముస్లిములు సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మసీదులో టెంట్ల ఏర్పాటు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. మసీదుల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ అన్ని మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్యం నిర్వహణకు జవాన్లను నియమిస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో తాత్కాలిక స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అనుమతి తీసుకోవాలని కోరారు. తద్వారా అక్కడ సౌకర్యాలు కల్పించేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# భవనంలో ఒంటరిగా యువతి..

## హరర్ సినిమాను మించి సస్పెన్స్

ప్రస్తుతం హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. భాషతో సంబంధం లేకుండా ఇలాంటి జానర్ చిత్రాలు చూసేందుకు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. అనుక్షణం థ్రిల్లర్ విజువల్స్.. ఊహించని ట్విస్టులు.. సస్పెన్స్ ఉండే చిత్రాలకు ఫాలోయింగ్ రోజు రోజుకీ పెరుగుతుంది. ఈ క్రమంలోనే అటు ఓటీటీల్లో ఇలాంటి సినిమాలకు ఆదరణ కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు మిమ్మల్ని ఆశ్చర్యపరిచే అలాంటి ఓ సినిమా కథ గురించి తెలుసుకుందాం. ఈ సినిమా దక్షిణాది నుంచి అత్యుత్తమ చిత్రాలలో ఒకటి. ఒక యువతి ఒంటరిగా భవనంలో నగ్నంగా చిక్కుపోతుంది. ఆమె అక్కడి నుంచి బయటపడాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆమె ఎలా బయటపడుతుంది.. ? అదే ఆమె ముందున్న పెద్ద ప్రశ్న. అసలు ఆమె ఎవరు ? ఆ భవనంలోకి ఎలా వెళ్లింది.. ? ఊహించని పరిస్థితిలో ఎందుకు ఉండిపోయింది.. ? అనేది తెలియాలంటే ఈ సినిమాను చూడాల్సిందే. ఈ సౌత్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా పేరు ఆడై. ఈ సినిమా స్త్రీ స్వాతంత్ర్యం తిరుగుబాటు ధోరణి, దానితో వచ్చే బాధ్యతలను తెలియజేస్తుంది. ఈ సినిమా కథ మొత్తం కామిని అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. ఆమె జీవితంలో ఎప్పుడూ భిన్నమైన మార్గాన్ని ఎంచుకుంటుంది. రాజీపడని, స్వార్థపరురాలైన అమ్మాయి. ఆమె తన తండ్రితో నివసిస్తుంది . చిన్న వయసులోనే తల్లి మరణిస్తుంది. కామిని ఒక టీవీ ఛానల్‌లో పనిచేస్తుంది. అక్కడ ఆమె సాహసోపేతమైన , సామాజిక సమస్యల ఆధారంగా కార్యక్రమాలను నిర్మిస్తుంది. ఆమె ప్రవర్తన, నిర్భయ స్వభావం చాలా మందిని బాధపెడుతుంది. స్నేహితులతో కలిసి రాత్రి పార్టీ చేసుకున్న తర్వాత, ఆమె ఉదయం భవనంలో ఒంటరిగా ఉంటుంది. ఆమె అక్కడికి ఎలా చేరుకుందో ఆమెకు ఏమీ గుర్తు ఉండదు. అనుక్షణం ఊహించని ట్విస్టులు.. థ్రిల్లింగ్ సస్పెన్స్ తో సాగే ఈ సినిమా ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇందులో అమలా పాల్ కథానాయికగా నటించింది. ఇందులో ఆమె పాత్రకు విమర్శలు ఎదుర్కొంది. కానీ తన నటనతో ప్రశంసలు సైతం అందుకుంది.



# ఆకట్టుకుంటున్న ఆటిట్యూడ్ స్టార్ 'రెడ్డి మామ' సాంగ్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా 'బరాబర్ ప్రేమిస్తా'. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటిస్తోంది. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ మాస్ బీట్ సాంగ్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు. 'రెడ్డి మామ' అంటూ హుషారుగా సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించారు. నకాష్ అజీజ్, సాహితి చాగంటి ఆలపించగా.. ఆర్ఆర్ ధృవణ్ మంచి ఊపున్న బీట్‌ను అందించారు. ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్‌గా ఈ పాట ఉందని దిల్ రాజు మెచ్చుకున్నారు. చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే రిలీజ్ కాబోతోన్న ఈ చిత్రానికి వైఆర్ శేఖర్ కెమెరామెన్‌గా, బొంతల నాగేశ్వర్ రెడ్డి ఎడిటర్‌గా పని చేశారు.

# అదిరిపోయే డ్యాన్స్ సాంగ్

విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా ఎన్ఐకె స్టూడియోస్ ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం'. ఈ సినిమా భారీ సెట్‌లో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్యమీనన్‌పై గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో అదిరిపోయే డ్యాన్స్ సాంగ్ షూటింగ్ జరుగుతోంది. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నానక్ రామ్ గూడ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది. హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నష్, ఐశ్వర్య మీనన్‌పై ఓ గ్రాండ్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం ఓ భారీ సెట్ నిర్మించారు. మ్యూజిక్ డైరెక్టర్ అభే ఓ బ్లాక్ బస్టర్ నెంబర్‌ను కంపోజ్ చేశారు. కాలభైరవ, అనురాగ్ కులకర్ణి, మంగ్లీ ఆలపించిన ఈ సాంగ్‌కి కాసర్ల శ్యామ్ అద్భుతమైన లిరిక్స్‌ని రాశారు. కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయి. నాగబంధం సినిమా 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల కానుంది.





# లుక్స్‌తోనే భయపెట్టిన తమన్నా.. ఉత్కంఠంగా 'ఓదెల 2' టీజర్

'ఓదెల రైల్వేస్టేషన్' (2021)కి సీక్వెల్‌గా 'ఓదెల 2'తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా ప్రధాన పాత్రలో నటించగా, హెబ్బా పటేల్, వశిష్ట కీలక పాత్రలు పోషిస్తున్నారు. తొలి భాగాన్ని తెరకెక్కించిన అశోక్ తేజయే రెండో భాగానికి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌పై డి. మధు నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా..నాగసాధు పాత్రలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా టీజర్ ని మహాకుంబమేళాలో విడుదల చేశారు మేకర్స్. నాగసాధు పాత్రలో తమన్నా నటన అదిరిపోయింది. ఉత్కంఠ రేకెత్తించే సీన్లలో టీజర్‌ని కట్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్స్‌కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు విడుదలైన టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచేసింది.



# 'భైరవం' థీమ్ సాంగ్ రిలీజ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో 'భైరవం'మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది అని మేకర్స్ తెలిపారు. విజరు కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. శుక్రవారం మేకర్స్ 'భైరవం' థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. మహా శివరాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈ పాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్ప శక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇన్టూ, ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. ఆలయం ముందు చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమవుతున్నందున, ఈ పాట 'భైరవం' పై అంచనాలను మరింత పెంచింది. సమ్మర్ స్పెషల్‌గా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,